మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

సోమవారం 26 ఫిబ్రవరి 2024 పేజీలు 8

- యదేచ్ఛగా దొంగ రిజిస్ట్రర్లకు అక్రమ అడ్డగా సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం
- అధికారి తప్పిదం ఒకటైతే.. కార్యాలయ సిబ్బంది సైతం
- వివాదాస్పద భూములపై కన్ను
- పాత స్టాంపు పేపర్లతో ఫేక్ అగ్రిమెంట్లు
- అనుమతులు లేని వెంచర్లలో ఇష్టానుసారంగా రిజిస్ట్రేషన్లు
- సబ్‌రిజిస్టర్ పై ఎఫ్ఐఆర్ నమోదు ఆలస్యంగా వెలుగులోకి



# పైసా వసూళ్లతో దొంగ రిజిస్ట్రేషన్లు..?



జిల్లా కేంద్రంలో ఉన్న సబ్‌రిజిస్ట్రర్ కార్యాలయంలో అక్రమ రిజిస్ట్రర్లకు అధికారి ఉదాసీన వైఖరిని అవలంబిస్తున్నారు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కార్యాలయ సిబ్బంది అడిగినంత ఇస్తే చాలు.. లేకపోతే వారు లింకు డాక్యుమెంటులు లేకుండానే ఖాళీ స్థలాలు, వెంచర్లో రోడ్లకు సంబంధించిన స్థలాలు కబ్జాలు, ఖాళీ స్థలాలు, ప్రభుత్వ స్థలాలు, వివాదస్పదమైన ప్లాట్లపై యదేచ్ఛగా అక్రమ రిజిస్ట్రేషన్లు వనపర్తి సబ్ రిజిస్టర్ తేర లేపారు. ఈ మేరకు కొంతమంది డాక్యుమెంటల్ రైటర్లు స్థానిక లీడర్లతో చలామణి అవుతున్న పలువురు రియల్ ఎస్టేట్ ఏజెంట్లు ఉమ్మడిగా ఏర్పడి అనుమతులు లేని వెంచర్లలో బాధితులే లక్ష్యంగా పెట్టుకొని అక్రమాలకు పాల్పడుతున్నారు. జిల్లాలోని రియల్ దందా కోట్లల్లో డిమాండ్ ఉంది. రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం చేసే ప్రతి పనిలో సబ్ రిజిస్ట్రర్ వాట ఉందని ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే. ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి కొట్టి ఆయన పైసావసూల్‌కు పాల్పడుతున్నారని బాధితులు మొరపెట్టుకుంటున్నారు.

**– వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్**

***– వివాదాస్పద ప్లాట్లల్లో బై నెంబర్లతో రిజిస్ట్రేషన్***

వనపర్తి సబ్‌రిజిస్ట్రర్ కార్యాలయం అక్రమాలకు వేదికగా మారుతుందని ఆరోపణలు వినిపిస్తున్నా యి. ప్రభుత్వ, అసైన్డ్, కోర్టులో ఉన్న వివాదాస్పద భూములు, సర్వే నెంబర్లలో వెలసిన వెంచర్లో ప్లాట్లతోపాటు వెంచర్లలో ఉన్న రోడ్లను సైతం బై నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసిన ఘనత వనపర్తి సబ్ రిజిస్టర్‌కు దక్కింది. ఎవరికి అనుమానం రాకుండా పదేళ్ల క్రితం జరిగిన రిజిస్ట్రేషన్ల ఆధారంగా.. పాత పద్ధతిలోనే పాత స్టాంప్ పేపర్లను ఎమ్మార్పీ రేటు కన్నా ఎక్కువ రేటుకు కొనుగోలు చేస్తున్న పరిస్థితి. వెంచర్‌లో ఉన్న సర్వే నెంబర్లలోని కొన్ని నెంబర్‌గా వేసుకొని యదేచ్ఛగా పాత తేదీలలో అగ్రిమెంట్ చేస్తున్నట్లు ఫేక్ అగ్రిమెంట్లు, డాక్యుమెంట్లను సృష్టిస్తున్నారు. సబ్ రిజిస్టర్ ఆఫీస్‌లో ఇలాంటి ఘటనలు వెలుగు చూస్తూనే ఉన్నాం.

***– సబ్ రిజిస్టర్ నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు...!***

రిజిస్ట్రేషన్ శాఖలో సబ్ రిజిస్ట్రర్ రాజ్యమేలుతున్నాడు. లేఅవుట్, నాన్ లేఅవుట్ నిబంధనలను తుంగలో తొక్కి రిజిస్ట్రేషన్లు చేస్తూ లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. దొరికితే దొంగ లేకపోతే దొర అన్న చందంగా తయారైంది. కానీ సబ్ రిజిస్ట్రర్‌కి ఉన్నతాధికారుల ఆదేశాలు కూడా బేకతర్ చేసే పరిస్థితి. అయితే ఇటీవల కాలంలో గోపాల్ పేట వెళ్లే దారిలో

మిగతా 2లో

# వైభవంగా రథోత్సవం

**- పాల్గొన్న. జిల్లా కలెక్టర్.రవి నాయక్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్ రెడ్డి**



**దేవరకద్ర మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ జిల్లాలోని తెలంగాణ తిరుపతిగా ప్రఖ్యాతి గాంచిన శ్రీ శ్రీ మన్యంకొండ శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగం గా. శనివారం అర్ధరాత్రి .ఆదివారం తెల్లవారు జామున మూడున్నర గంటల సమయం లో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం కన్నుల పండుగగా వైభవంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కొండపై నుంచి స్వామి వారిని మంగళ వాయిద్యాల నడుమ పల్లకి సేవ నిర్వహిస్తూ గరుడ వాహనంలో భక్తుల మధ్యకు తీసురాగా అందరూ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి హారతినిచ్చారు. స్వామివారి రథోత్సవ కార్యక్రమం వేడుకలకు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ రవి నాయక్.మహబూబ్నగర్ ఎమ్మెల్యే .యెన్నం శ్రీనివాస్ రెడ్డి జిల్లా ప్రత్యేక అధికారులు

మిగతా 2లో



# ఎన్నికలకు ముందు కాంగ్రెస్ హామీలు అందరికీ అన్ని.. ఇప్పుడు కొందరికే..



- హామీలను విస్మరించి పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం
- ముఖ్యమంత్రులు మారుతూ ఉండొచ్చు తెలంగాణ తెచ్చింది మాత్రం కేసీఆర్
- పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించి బిఆర్ఎస్ సత్తా చాటుదాం
- బిఆర్ఎస్ పూర్వవైభవానికై కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి
- పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు కేటీఆర్

**అచ్చంపేట (లింగాల), మేజర్‌న్యూస్:**
అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ తెలంగాణ తెచ్చిన నాడే తెలంగాణ ప్రజల మనసులు కెసిఆర్ గెలిచాడని, ముఖ్యమంత్రులు ఎంతమంది ఉన్నా తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన నాయకుడు కెసిఆర్ ఒక్కరేనని, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడం బిఆర్ఎస్‌తోనే సాధ్యమని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆదివారం అచ్చంపేటలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అధ్యక్షతన జరిగిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరై బిఆర్ఎస్ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతూ ఉండొచ్చు కానీ తెలంగాణ తెచ్చిన కేసీఆర్ చరిత్రను ఎవరు చెరిపేయలేరని అన్నారు. ఎన్నికలకు ముందు అందరికీ అన్ని అని చెప్పి అధికారంలోకి వచ్చాక ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కొందరికే అంటూ తిరకాసు పెడుతూ హామీలను విస్మరించి పాలన సాగిస్తున్నదని విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసిందని లంకె బిందెలు ఉన్నాయని అనుకుంటే ఒట్టి కాలికుండలు మాత్రమే ఉన్నాయని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి మాదిరిగా మాట్లాడడం లేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధు కోసం మొహాలు చూసుకుని పరిస్థితి వచ్చిందన్నారు. కరెంటు కోతలు తాగునీటి గోసలు తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభమయ్యాయని ఇదేనా మార్పు అంటే అని ప్రశ్నించారు. మిషన్ భగీరథ సక్రమంగా నిర్వఅనుకోహించలేని స్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. అధికారంలోకి వస్తామని

మిగతా 2లో

## వైభవంగా రథోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

పాల్గొని స్వామివారిని దర్శించుకుని రథోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.. అనంతరం అందరూ కలిసి వెంకటేశ్వర స్వామి నామస్మరణంతో మన్నెంకొండ వాస గోవిందా గోవిందా అంటూ. స్వామివారినీ తలుచుకుంటూ స్వామివారి రథోత్సవం ముంగడికి లాగుతూ ప్రారంభించారు. ఈ రథోత్సవ వేడుకలకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పుష్కరి నదిలో స్నానాలు ఆచరించి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్,.ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంధర్ రెడ్డి, మహబూబ్ నగర్ మున్సిఫల్ చైర్మెన్ ఎ. ఆనంద్ గౌడ్, ఆలయ ఇఓ శ్రీనివాస రాజు, తదితరులు పాల్గొన్నారు

## గ్రామాలలో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తిప్రతినిధి, మేజర్ న్యూస్:** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలలో తాగునీటికీ ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని, అందుకు కావలసిన తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఉదయం ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలలో తాగునీటికీ ఎలాంటి సమస్యలు రాకుండా ఉండాలని అందుకు కావలసిన తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఆర్ డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఈఈ మేఘారెడ్డి పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి కావలసిన నిధులకు ఎలాంటి ఇబ్బంది లేదని, నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి ముందుగా రూ. 2కోట్ల 2లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికలను వెంటనే తయారు చేసి అమలు చేయాలన్నారు. బోరు బావులు తవ్వించుట, పాత సమస్యల పరిష్కారం, పలు మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించి ఎక్కడ ఎలాంటి సమస్య లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఈఈ మేఘా రెడ్డి, ఖిల్లా ఘణపురం ఏఈ రవీందర్ , పెద్దమందడి ఏఈ హరీష్ పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోండి



**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** అలంపూర్ నియోజకవర్గంలో ఎర్రవల్లి మండల కేంద్రంలో బీచుపల్లి ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి బిజెపి విజయ సంకల్ప బస్సు యాత్ర ఆదివారం ప్రారంభమైంది. ఈ యాత్ర అల్లంపూర్‌కుచేరుకుని జోగులాంబ అమ్మవారికు కుంకుమార్చన చేయించి బాల బ్రహ్మేశ్వర స్వామికి అభిషేకం చేయించి. శాంతినగర్ కి బయలుదేరారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి యాదగిరి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి ముఖ్య అతిథులుగా యాత్ర కొనసాగిస్తున్నారు .ఈ యాత్రలో భాగంగా వడ్డేపల్లి బిజెపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున ఈ యాత్రకు రావడం జరిగింది. ముఖ్య అతిథులకు స్వాగతం పలికి రవీంద్ర హై స్కూల్ నుండి శాంతినగర్ వరకు పాదయాత్ర బైకు ర్యాలీ చేసుకుంటూ బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బంగారు శృతి మాట్లాడుతూ సాంప్రదాయ చేతివృత్తులు హస్త కళాకారులను చేపట్టడంతో పాటు ఆర్థికంగా చేత అందించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. జేల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పీఎం విశ్వకర్మ పథకానికి కేంద్ర ప్రభుత్వం 13 వేల కోట్లు మంజూరు చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం పథకాలను ఇస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి బిజెపి నాయకులు కార్యకర్తలు బంగారు శృతికి బోయ వాల్మీకులు వినతిపత్రం ఇస్తూ భారతదేశమంతటా వాల్మీకి బోయలు రిజర్వేషన్ కలిగి ఉన్నప్పటికీ తెలంగాణలో మాత్రం బీసీఏలుగా ఉన్నారు. గత డెబ్బై సంవత్సరాలుగా ఉద్యమాలు చేస్తూనే ఉన్నాం .గత ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి కర్నూలు సభలో వాల్మీకి బోయలను ఎస్టి రిజర్వేషన్ కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది .కానీ ఇప్పటివరకు మాకు న్యాయం జరగలేదు .కాబట్టి మాకు న్యాయం జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని. మీకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అధిష్టానానికి ఎస్టీ గురించి తెలియజేయాలని వడ్డేపల్లి బిజెపి నాయకులు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ గౌడ్. మండల అధ్యక్షులు నరసింహులు .పట్టణ అధ్యక్షులు రామకృష్ణ నాయుడు. ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు. కార్యదర్శి శివ .బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇప్పుడు కొందరికే..

(మొదటిపేజీ తరువాయి)



కాంగ్రెస్ నాయకులు అనుకోలేదని అందుకే అడ్డగోలుగా హామీలు ఇస్తూ అందరికీ అన్ని ఇస్తామన్నారని ఇప్పుడేమో కొందరికి ఇస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. డిసెంబర్ 9న రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన గడువు దాటిందన్నారు. కెసిఆర్ ఇంట్లో ఒకరికి పెన్షన్ ఇస్తున్నారని మేము అధికారంలోకి వస్తే ఇంట్లో అవ్వ తాతలకు ఇద్దరికీ రు.4000 చొప్పున ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఒక కోటి 67 లక్షల మంది 18 సంవత్సరాలు నిండిన ఆడబిడ్డలు 2500 కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కోటి ఇరవై నాలుగు లక్షల గ్యాస్ కలెక్షన్లు ఉన్నాయని వారు 500 కే సిలిండర్ కోసం చూస్తున్నారన్నారు ఒక కోటి 34 లక్షల 50వేల కరెంటు మీటర్లు ఉండగా అప్పుడేమో అందరికీ 200 యూనిట్ల కరెంటు ఫ్రీ అని చెప్పి ఇప్పుడేమో కొందరికి అంటున్నారని అన్నారు. వందరోజుల పాటు ప్రభుత్వానికి అవకాశం ఇద్దామని శ్రీకృష్ణుడు శిశు పాలుడు 100 తప్పులు లెక్కపెట్టినట్లు ఆగుదామనుకున్నామని కానీ తొలి అసెంబ్లీ సమావేశంలోనే బిఆర్ఎస్ పార్టీ పైన మా పార్టీ అధినేత పైన అడ్డగోలుగా విమర్శలు చేశారని ప్రతిగా మాట్లాడాల్సిన పరిస్థితి వాళ్ళు తీసుకొచ్చారని అన్నారు. పార్టీ కార్యకర్తలు ఎలాంటి పదవులు ఆశించకుండా కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ కోసం సంవత్సరాల పాటు కష్టపడి పని చేశారని వారందరికీ ధైర్యం ఉందని భవిష్యత్తు పైన భరోసా ఉందని అన్నారు.పార్టీ నాయకులు ఆత్మవిశ్వాసంతో ఉంటూ కార్యకర్తలను ఒక సంవత్సరం పాటు కాపాడుకుంటే ఆ కార్యకర్తలే నాయకులను కాపాడుకుంటారని సూచించారు. ప్రధాని మోడీ నాయకత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని జాతీయ హెూదాను ఇవ్వకుండా ప్రక్కనున్న కర్ణాటక రాష్ట్రంలోని అప్పర్ భద్ర కు జాతీయ హెూదా ఇచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని దగా చేశారని విమర్శించారు. కృష్ణా రివర్ మేనేజ్మెంట్ కు తెలంగాణ లోని కృష్ణా నది పైన ఉన్న ప్రాజెక్టులను ఇచ్చి, కృష్ణ నీళ్లను కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీ చేతిలో పెట్టిందని అన్నారు. ఇటీవలనే నల్గొండలో బిఆర్ఎస్ పార్టీ లొల్లి పెడితే దెబ్బకు దిగివచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం పెట్టి కెఆర్ఎంబి కి ఇవ్వలేదని తీర్మానం పెట్టారని గుర్తు చేశారు అన్నారు. రెండు జాతీయ పార్టీలు తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. గులాబీ జెండా ఉంటేనే తెలంగాణ ప్రయోజనాలు గల్లీ నుంచి ఢిల్లీ దాకా కాపాడతాయని పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి బిఆర్ఎస్ సత్తా చాటాలని అన్నారు. టిఆర్ఎస్ పూర్వ వైభవానికి కార్యకర్తలు నాయకులు సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకంగా తీసుకొని ప్రజల మధ్యన ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేసినట్లు తెలిపారు. శాసనసభ్యుడుగా తాను పనిచేసిన 10 ఏళ్లలో అచ్చంపేట నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి కోసం పనిచేసినట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ శాంతా కుమారి, మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, బిఆర్ ఎస్ నాయకులు బాజిరెడ్డి గోవర్ధన్, వెంకటేష్ ,శ్రీకాంత్ భీమా,పద్య జడ్పీటీసీ రాంబాబు, అమీనుద్దీన్ లింగాల సింగిల్విండ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి పాల్గొన్నారు.

## పైసా వసూలతో దొంగ రిజిస్ట్రేషన్లు..?

(మొదటిపేజీ తరువాయి)

15 ఏళ్ల క్రితం వేసిన రాఘవేందర్ వెంచర్‌లోని సి బ్లాక్‌లోని రోడ్లను ప్లాట్లుగా చేసి 8 ప్లాట్లను ఇతరులకు విక్రయించారని, గతంలో ఎస్పీ, కలెక్టర్‌లకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు పేర్కొన్నారు. మున్సిపాలిటీకి కేటాయించిన 10 శాతం భూమిని, వెంచర్‌లో ఉన్న రోడ్లను రియల్ ఎస్టేట్ యజమానులు దురాశతో ప్లాట్లుగా మార్చి రిజిస్ట్రేషన్ చేసుకున్న తీరును తప్పు బట్టి సబ్ రిజిస్ట్రర్‌కు బాధితులందరూ విన్నవించుకున్న సంఘటనలు ఉన్నాయి. అయితే సబ్ రిజిస్టర్ పట్టి వ్యవహరించడంపై ఎస్పీ, కలెక్టర్ కు బాధితులు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ సైతం సబ్ రిజిస్టర్ పై సీరియస్ కావడం జరిగింది. పరిస్థితి మారకపోవడంతో సబ్ రిజిస్టర్ అక్రమ ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా అయింది. దీంతో బాధితుల ఫిర్యాదు స్వీకరించి సబ్ రిజిస్టర్ పై కేసు నమోదు చేయడం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.



సబ్ రిజిస్ట్రర్

***– ఇస్తే సరే...... లేకపోతే కిరికిరి..!***

కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది చేయి తడిపితేనే పని జరుగుతుంది. సాధారణంగా ఈసీ, సిసీ, మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్లే కాదు భూమికి సంబంధించిన కీలకమైన దస్త్రాలు సైతం ఇలా ఏది కావాలన్నా రూ.1000 నుంచి రూ. 2000 సమర్పించాల్సిందే. అలాగే ప్రతి చిన్న పనికి డాక్యుమెంట్ రైటర్స్ ను ఆశించాల్సిందే.. ఎవరు వెళ్లిన వాళ్లకు నెంబర్ ఇచ్చి రావాలి.. పనికి ముందుగా, పని అయిన తర్వాత సాయంత్రం వెళ్లి కార్యాలయ సిబ్బందికి, డాక్యుమెంట్ రైటర్స్ కి ముడుపు చెల్లించాల్సిందే. వీరి అక్రమ ఆగడాలకు చెక్కు పెట్టడంలో ఉన్నత స్థాయి అధికారులు విఫలమయ్యారు అని చెప్పాలి. మొదటి నిందితుడిగా వనపర్తి సబ్ రిజిస్ట్రర్‌ను, రెండు, మూడు, నాలుగో నిందితులుగా కార్యాలయం సిబ్బందిని, ఐదవ నిందితుడిగా డాక్యుమెంట్ రైటర్, 6 నుండి 10 వరకు రియల్ ఎస్టేట్ వెంచర్ యజమానులను చేర్చారు. ఇటీవల బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో కార్యాలయంలో ఉన్న సిబ్బందిపై, సబ్ రిజిస్టర్ పై కేసు నమోదు కావడంతో జిల్లా కేంద్రంలో హాట్ టాపిక్ మారింది.

***– బాధితుడు బొడ్డుపల్లి సతీష్***

మున్సిపాలిటీ పరిధిలోని నర్సింగాయపల్లి శివారులో రోడ్లను ప్లాట్లుగా చూపించి బై నంబర్లు వేసి రిజిస్ట్రేషన్లు చేసిన సబ్ రిజిస్ట్రర్ క్రిస్టఫర్ పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పలుమార్లు రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లి సబ్ రిజిస్ట్రర్‌ను కలిసి మా గోడును విన్నవించానా పట్టించుకోలేదు. అనంతరం ఎస్పీ, కలెక్టర్‌కు పిర్యాదు చేయడంతో అధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు గోపాల్ పేట పోలీస్ స్టేషన్‌లో సబ్ రిజిస్ట్రర్, కార్యాలయ సిబ్బందిపై కేసు నమోదైంది.

## బూడిదిపాడు చౌరస్తాలో రాతి నంది విగ్రహం ఏర్పాటుచేసిన కమిటీ సభ్యులు

**- రూ 5 లక్షలతో విగ్రహ దాత రమేష్**

**- చక్కటి నంది విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఆళ్లగడ్డ శిల్పి**



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను భక్తులు వివిధ దూర ప్రాంతాల నుండి ఆంధ్రప్రదేశ్ కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ రాష్ట్రాల నుండి స్వామివారిని అమ్మవారిని దర్శించుకోవడానికి ప్రతి రోజు వేలాదిమందిగా తరలివస్తున్నారు. కొంతమంది భక్తులు స్వామివారిని అమ్మవారి దర్శించుకోవడానికి రహదారి వెంబడా అనేక ఇబ్బందులు కు గురికావడంతో ప్రస్తుత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అల్లంపూర్ చౌరస్తా నుండి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలవకుండా బూర్దిపాడు చౌరస్తాలో రాతి నంది విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పంతో కమిటీ సభ్యులు చైర్మన్ చిన్న కృష్ణయ్య అధ్యక్షతనలో ముందుకొచ్చారు. పెద్ద రాతి నంది విగ్రహం ఎలా తయారు చేయాలనే సమాలోచనలు ఉండడంతో సంగారెడ్డి జిల్లాకు చెందిన దాత రమేష్ అనే వ్యక్తి ముందుకొచ్చి రాతి నంది విగ్రహాన్ని ఐదు లక్షలతో తయారు చేయించడానికి ముందుకు వచ్చారు. నంది విగ్రహం ఏర్పాటు చేయడానికి దాత ముందుకు రావడంతో బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ కమిటీ బూడిదిపాడు చౌరస్తాలో పెద్ద రాతి నంది విగ్రహం ఏర్పాటు చేయడానికి ఆళ్లగడ్డలోని ఒక శిల్పితో చక్కటి రాతి నంది విగ్రహాన్ని తయారు చేయించారు. సంగారెడ్డి జిల్లాకు చెందిన దాత రమేష్ సహకారంతో ఆదివారం రోజు ఆళ్లగడ్డలో రాతి నంది విగ్రహాన్ని చెక్కిన శిల్పి నుండి తీసుకువచ్చి బూర్దిపాడు చౌరస్తాలోని కమిటీ చైర్మన్ చిన్న కృష్ణయ్య కమిటీ సభ్యులు కలిసి ఏర్పాటు చేయించారు. అల్లంపూర్ పుణ్యక్షేత్రంలోని ఐదవ శక్తిపీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ అమ్మవారు బాల బ్రహ్మేశ్వర స్వామి నవబ్రహ్మ ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చక్కటి ప్రయాణం చేసుకోవడానికి నంది విగ్రహాలు ఏర్పాటు చేయడంతో భక్తులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అలాగే బైరాపురం స్టేజ్ దగ్గర కూడా మరో రాతి నంది విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి పనులు కొనసాగుతున్నాయి. ఇంత పుణ్యక్షేత్రమైన అలంపూర్ లో శక్తి పీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు ప్రతిరోజు భక్తుల రద్దీ పెరుగుతుండడంతో అల్లంపూర్ చౌరస్తా నుండి వచ్చే భక్తులకు బూడిది బైరాపురం స్టేజీల దగ్గర నంది విగ్రహాలు ఏర్పాటు చేయడంతో సులభతరంగా భక్తులు ఆలయాలకు చేరుకోవచ్చని ఆలయ కమిటీ చైర్మన్ చిన్నకృష్ణయ్య ఈవో పురేందర్ కుమార్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంకటనారాయణ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నీలప్ప ,తదితరులు ఉన్నారు.

## పది విద్యార్థులకు సైన్స్ టాలెంట్ నిర్వహణ



**మహబూబ్నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్:** ఆదివారం 10వ తరగతి ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థులకు ప్రభుత్వ బి ఎడ్ కళాశాలలో మేటమైండ్ అకాడమీ ఏ బిజీ కలాం సైన్స్ ల్యాబ్ సంయుక్తంగా సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. పరీక్షా పత్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవీందర్ విడుదల చేశారు. రవీందర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షలకు హాజరైతే పోటీ తత్వం ఎదుర్కోవడానికి కావలసిన సమాచారాన్ని పొందవచ్చని విద్యార్థులకు తెలిపారు. పరీక్షకు 400 మంది విద్యార్థులు హాజరయ్యారని మెటా మైండ్ అకాడమీ ఛైర్మెన్ మనోజ్ కుమార్ ,అకాడమిక్ అడ్వైజర్ విశ్వనాథ్, ఏపీజే కలాం సైన్స్ ల్యాబ్ సుధీర్ తెలిపారు. మొదటి మార్కులు సంపాదించిన విద్యార్థులకు మొదటి బహుమతిగా 3000 రూపాయలు,రెండవ బహుమతి 2000 రూపాయలు, మూడవ బహుమతి ఒక వెయ్యి రూపాయలు విద్యార్థులకు అందజేస్తారు. ప్రశంసా పత్రాలను అందజేస్తామని నిర్వాహకులు తెలుపారు. సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించి విద్యార్థుల ప్రతిభను వెలిగితీయాలని ప్రయత్నించిన మితామీన్డ్ అకాడమీ వారికి డిఇఓ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రవీందర్, ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్, బాలు యాదవ్ తపస్ కర్ణాకర్ గౌడ్, రాజాక్ ,పాల్గొన్నారు.

## ఏకాదశధినకర్మలో టీటీడీ బోర్డు మాజీసభ్యులు, కాంగ్రెస్ నాయకులు జీవన్ రెడ్డి



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవ్ ముదిరాజ్ తండ్రి కీ!!శే !!గోవర్ధన్ ముదిరాజ్ ఏకాదశ దినకర్మ కార్యక్రమానికి టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నే జీవన్ రెడ్డి హాజరై ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మనపాడు మండల పరిధిలోని అమరవాయి గ్రామానికి చెందిన విలేకరి స్వాములు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అక్కడకు చేరుకుని భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా శాంతినగర్ శివ శివాని హై స్కూల్ కరస్పాండెంట్ శ్యాంసుందర్ అమరవాయి విలేకరి స్వాముల కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రవి నేతాజీ గౌడు టి.గోపాల్ కురుమన్న పాల్గొన్నారు.

## వాహనం ఢీకొని వాహనదారుడికి గాయాలు

### - మానవత్వం చాటుకున్న 108 సిబ్బంది





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** గుర్తుతెలియని వాహనం ఢీకొని ద్విచక్ర వాహనదారునికి గాయాలైన సంఘటన ఆదివారం కొత్తకోట మండల పరిధిలోని జాతీయ రహదారి 44 పై చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం... హైదరాబాద్ నుండి పొద్దుటూరు కి ద్విచక్ర వాహనంపై బయలుదేరగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో షేక్ ఇమామ్ హుస్సేన్ కి తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న వారు 108 కి సమాచారం ఇవ్వగా కడుకుంట్ల అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ప్రభాకర్, పైలట్ రాఘవేంద్ర క్షతగాత్రునికి చికిత్స అందిస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం క్షతగాత్రుని వద్ద ఉన్న 36 వేల రూపాయలు, పర్సు, ఐడి కార్డులు డాక్టర్ మాళవికకు అందజేసి క్షతగాత్రుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో 108సిబ్బందిని పలువురు అభినందించారు.

## భవిష్యత్తు నిర్మాతలను తయారు చేసే బాధ్యత మనపైన ఉంది - ఎమ్మెల్యే యెన్నం



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** భవిష్యత్తు నిర్మాతలను తయారు చేసే బాధ్యత మనపై ఉందని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. విద్యా యాత్ర లో భాగంగా ఆదివారం సమీకృత జిల్లా అధికారుల సముదాయం, . జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జరిగిన విద్యా యాత్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆత్మీయ కానుకను తన సొంత నిధులతో 2డి/3డి అనిమేటెడ్ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను ప్రైవేటు పాఠశాలల్లో చదివే పదవ తరగతి విద్యార్థులకు అందించి ఆయన మాట్లాడారు. అంతకుముందు అనిమేటెడ్ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్ క్యూఆర్ కోడ్ ద్వారా వినియోగించే విధానాన్ని స్వయంగా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఎమ్మెల్యే స్వయంగా వివరించారు. భవిష్యత్తులో సెల్ ఫోన్ టీచర్ అయ్యే అవకాశం ఉంది అని, పాఠశాల విద్య తర్వాత ఎక్కువ శాతం ఆన్లైన్ ద్వారానే విద్య అభ్యసించే అవకాశం ఉంది అని ఆయన చెప్పారు. ఇప్పుడు మీకు అందిస్తున్న టెక్నాలజీ ప్రపంచంలో ఎవరికీ లేదు అని, ఈ టెక్నాలజీ ద్వారా లబ్ధి పొందుతున్న మొదటి లబ్ధిదారులు మహబూబ్ నగర్ విద్యార్థులే అని ఆయన చెప్పారు. పరీక్షలకు సమయం తక్కువగా ఉంది కాబట్టి ఈ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను రివిజన్ కోసం ఉపయోగించుకోండి అని ఆయన చెప్పారు. విద్యార్థులను ఒత్తిడికి గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని , వారు సాధించే మార్కులు ప్రధానం కాదు అని, మూడు గంటల పరిక్ష లో వారి నైపుణ్యాన్ని ప్రదర్శించే అవకాశం తక్కువ అని, అందుకే విద్యార్థుల్లో దాగిన నైపుణ్యాన్ని వెలికి తీసి సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థి ని తయారు చేయాలి అని ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు ఆయన సూచించారు. ఇంటర్ విద్యాభ్యాసం కోసం సుదూర ప్రాంతాలకు పోవాల్సిన అవసరం లేదు అని, మహబూబ్ నగర్ లో కూడా మంచి కళాశాలు ఉన్నాయి అని, రెండు సంవత్సరాల విలువైన సమయాన్ని జీవితంలో నష్ట పోకుండా ఇంటర్ విద్య ను ఇక్కడ తల్లిదండ్రుల సంరక్షణ లో ఉండి చదువుకుంటే ఒత్తిడి ని జయించవచ్చు అని ఆయన చెప్పారు. సోషల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థి మలావత్ పూర్ణ, క్రీడాకారిణి పివి సింధు, లాంటి వారిలాగా విద్యార్థులను మీ పాఠశాల నుంచి కూడా తయారు చేయడం లో దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. తప్పకుండా ప్రతి ఒక్కరూ వార్త పత్రిక లను చదువాలనీ, ప్రతి ఒక్కరికీ చాలా ఉపయోగపడుతుంది అని, వచ్చే విద్యాసంవత్సరం నుంచి 50 గ్రంథాలయాలను మహబూబ్ నగర్ లో విద్యార్థుల కోసం ఏర్పాటు చేస్తున్నాం అని ఆయన తెలిపారు. బేసిక్ ప్రాక్టీస్ పాఠశాల లో చదువుతున్న 50 మంది విద్యార్థులను త్వరలో హైదరాబాద్ లోని సాఫ్ట్వేర్ కంపెనీ సందర్శించే ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులకు 2డి 3డి అనిమేటెడ్ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, సియంఓ బాలు యాదవ్ , ఎయంఓ శ్రీనివాస్, హన్వాడ మండల ఎంఇఓ రాజు నాయక్, తెలంగాణ స్కూల్స్ రికగ్నిషన్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు వంశీ మోహన్ రెడ్డి, సభ్యులు లక్ష్మణ్ గౌడ్, నరేందర్ జీ, కృష్ణయ్య, , రిషి వెంకటయ్య, మోహన్ రెడ్డి వివిధ పాఠశాలల విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాలమూరు యూనివర్సిటీ సమస్యలను పరిష్కరించండి

### - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఎబివిపి వినతి - పియు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పాలమూరు యూనివర్సిటీ సమస్యలకు నిలయంగా మారిందిని మహబూబ్నగర్ జిల్లా ఏబీవీపీ విద్యార్థి సంఘం ఆదివారం కేంద్ర సహాయ మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి, జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు ఏబీవీపీ ఫిర్యాదు చేశారు. రెగ్యులర్ కోర్సుల పేరుతో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు చేసి విద్యార్థులతో డబ్బులు వసూలు చేస్తున్నారని, డిగ్రీ మరియు పీజీ విద్యార్థులకు అడ్వాన్స్ సప్లమెంటరీ పెట్టలేదని, యూనివర్సిటీలో బాలికల హాస్టల్ బిల్డింగ్ లేక చాలా ఇబ్బంది పడుతున్నారని, కాంట్రాక్టర్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని అన్నారు యూనివర్సిటీలో లా కళాశాల మరియు ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని, నియామక అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 100 కోట్ల నిధులను వెంటనే విడుదల చేసి పాలమూరు యూనివర్సిటీ అభివృద్ధికి తోడ్పడతారని ఎబివిపి విద్యార్థి సంఘ నాయకులు కోరారు.

## గద్వాల పెద్ద జాతర రథోత్సవ ఉత్సవాలలో పాల్గొన్న సరిత తిరుపతయ్య



జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా తేదీ: 24.02.2024 ( పెద్ద జాతర) రథోత్సవ ఉత్సవాలలో పాల్గొన్నా జోగులాంబ గద్వాల జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గద్వాల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య , తదనంతరం కుటుంబ సమేతంగా మంత్రాలయం పీఠాధిపతి స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది, వారితో పాటు మధుసూదన్ బాబు, రామలింగేశ్వర కంలే, డీటీడిసి నర్సింహా, భాస్కర్ యాదవ్, పెద్దోడి రామకృష్ణ, కొండపల్లి ఈశ్వర్, గంజి రాము, తుమ్మాల నరసింహులు, గడ్డం శ్రీను, గుడ్డెందొడ్డి ఎల్లప్ప, వెంకట్ స్వామీ గౌడ్, జి రామకృష్ణా, రాజేష్ గంజిపేట, మోహన్ యాదవ్, బంగి నవీన్, చింతలపేట రాజనర్సింహ, ఇలియాస్, జమాల్, అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్ పదవిపై ఉత్కంఠ నెలకొంది

### - కాంగ్రెస్ పార్టీకి కీలక పాత్ర పోషించిన నాయకులకే వరిస్తుంది అని విశ్వసనీయ సమాచారం

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడడంతో రాష్ట్ర ప్రభుత్వం పలు చైర్మన్ పదవులు రద్దు చేసి నూతన చైర్మన్ లను ఎన్నుకోవాలి అని ప్రతిపాదనలు పంపారు.నవాబుపేట మార్కెట్ యార్డు చైర్మన్ పదవి బీసీ సామాజికవర్గానికి చెందినవారు ఉండాలని ప్రతిపాదనలు పంపగా నవాబ్ పేటమండలంలో కాంగ్రెస్ పార్టీలో కీలకపాత్ర పోషించిన నాయకులకే వరిస్తుంది అని ఆపార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు మాట్లాడుకుంటున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నవాబ్ పేట మండలంలో కాంగ్రెస్ పార్టీకి అదిక మెజారిటీ రావడానికి అంతర్గతంగా నేరుగా క్రియాశీల పాత్ర పోషించిన నాయకులకే వరిస్తుంది అని విశ్వసనీయ సమాచారం ఉంది.మండలానికి చెందిన కొందరు ముఖ్య నాయకులు ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డిని సంప్రదించి పదవి కోసం శాయశక్తులా ప్రయత్నాలు చేస్తున్నారు.ఎంఎల్యే మార్కెట్ యార్డు చైర్మన్ పదవి ని ఎవరికి కట్టబెడతారో వేచి చూడాల్సిందే.మిగతా నాయకులకు ఏదో ఒక అవకాశం కల్పించాలని బుజ్జగించి సమన్వయ పరిచే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

## పార్టీకి పూర్వ వైభవం తీసుకొద్దాం - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** పార్టీకి పూర్వ వైభవం తీసుకొద్దాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు మహేందర్, కార్యనిర్వహక అధ్యక్షులు చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి రాజు నాయక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారిని అభినందిస్తూ, మండలం లోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని, దిశానిర్దేశం చేశారు. గత ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకుని ముందుకు పోదాం అని ఆయన చెప్పారు. అందరినీ కలుపుకొని క్షేత్ర స్థాయిలో పార్టీని పటిష్టం చేయాలని ఇతర నాయకులతో కలిసి సమన్వయం చేస్తూ పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారెపల్లి సురేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా అంబటి స్వామి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పట్టణంలో ని యాదవ సంఘం భవనం లో వనపర్తి జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా అంబటి స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని వివిధ దిన పత్రికల పాత్రికేయులు ఆదివారం పట్టణంలోని యాదవ సంఘం భవనంలో సమావేశమై ప్రెస్ క్లబ్ ఎన్నికకు సంబంధించిన పలు అంశాలు చర్చించారు. జర్నలిస్టుల హక్కులను సాధించుకోవడం కోసం పాత్రికేయులంతా సంఘాలకు అతీతంగా ఏకం కావాలని నిర్ణయించారు. జర్నలిస్టుల సంఘాల ముసుగులో నిజమైన పాత్రికేయులకు ఇండ్ల స్థలాల విషయంలో అన్యాయం చేయడం జరిగిందని చర్చించారు. ఒక ఇళ్ల స్థలాలే కాకుండా పలు సమస్యల పరిష్కారం కోసం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పోరాటం చేయుటకు నిర్ణయం తీసుకున్నారు. అందుకోసం వనపర్తి ప్రెస్ క్లబ్ కు కార్యవర్గం అవసరమని నిర్ణయించారు. అందరి జర్నలిస్టుల సమక్షంలో అంబటి స్వామిని ప్రేస్ క్లబ్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్వామి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల కోసం కలసికట్టుగా పని చేద్దామని అన్నారు. అన్ని దిన పత్రికలలో పని చేసే విలేకర్లు ప్రెస్ క్లబ్‌లో సభ్యులేనని అన్నారు. ప్రెస్‌క్లబ్‌కు యూనియన్ లు, అక్రిడిటేషన్‌లకు ఎలాంటి సంబంధం లేదన్నారు. పత్రికలో పని చేసే ప్రతిఒక్క జర్నలిస్టు సభ్యుడేనని ఆయన తెలిపారు. ఆయనను జర్నలిస్టులు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ దినపత్రికల బ్యూరోలు ,స్టాపర్లు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడిగా పాండు నాయక్



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలానికి చెందిన పాండు నాయక్ ను నారాయణపేట బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడిగా పాండు నాయక్ ను నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్‌కు కృతజ్ఞతలుతెలిపారు రాబోయేఎన్నికల్లో తప్పకుండా మళ్ళీ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ వస్తాడని ఈ సందర్భంగాపాండు నాయక్ తెలిపారు. పాండు నాయక్ బిజెపి గిరిజన జిల్లా అధ్యక్షుడు కావడం తో మండల బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## మాజీ మంత్రి డా.చిన్నారెడ్డినీ సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు



**గోపాలపేట మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా డాక్టర్ జి చిన్నారెడ్డ నీ నియమించి నందుకు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు అనంతరం హైదరాబాద్ ఆయన స్వగృహంలో మండల కాంగ్రెస్ నాయకులు శాలువా కప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుంద్రాతి గణేష్ గౌడ్ మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ రెడ్డి జిల్లెల్ల ప్రవీణ్ రెడ్డి తదితరులున్నారు

## సీఐ, ఎస్సై లకు ఘన సన్మానం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లోని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఛాంబర్ లో ఆదివారం కల్వకుర్తి సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి లను లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఇటీవల వారు ఇద్దరు కల్వకుర్తికి బదిలీపై వచ్చారు, లయన్సు క్లబ్ సేవలను సీఐ నాగరాజు అభినందించారు, ఈ కార్యక్రమంలో కోశాధికారి గోవిందు శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మిరియాల శ్రీనివాస్ రెడ్డి, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ గుబ్బా కిషన్, తర్నికల్ శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి అప్పాయిపల్లి శ్రీనివాస్, దుగ్గి వెంకటేష్, జూలూరు సత్యం, సురేందర్ రెడ్డి, పూరి రమేష్, రవి గౌడ్, గణేష్ తదితరులు ఉన్నారు.

## క్రికెట్ క్రీడాకారుని కలిసిన మండల నాయకులు



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన గణేష్ క్రికెట్ రంజి టీంకు సెలెక్ట్ అయిన సందర్భంగా పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జంగిడి ఆంజనేయులు .టైసన్ రఘు. ప్రవీణ్ కుమార్. సిద్దు కుర్వ. హరి తదితరులు పాల్గొన్నారు.

# భారత్ మాల బాధితులకు న్యాయం చేస్తాం

### - సిడబ్ల్యుసి మెంబర్ వంశీ చందర్ రెడ్డి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బారత్ మల బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇస్తూ.. ఈ సందర్భంగా సిడబ్ల్యుసి మెంబర్ వంశీ చందర్‌రెడ్డి, వాకిటి శ్రీహరిలు మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదు భోజ్యం లేదని , రైతే రాజు అనే పదాన్ని రాజకీయ నినాదంగా మార్చి.. ఈ పదాన్ని పాలకులు వాడుకుంటున్నారని , ఫలితంగా రైతులు వ్యవసాయం పట్ల మక్కువ చూపకుండా సేద్యానికి దూరమయ్యే పరిస్థితి దాపురించినదని వారన్నారు. చట్టబద్ధంగా భూసేకరణ చేసిన తదుపరి రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాల్సిన అధికారలు అవగాహన లోపంతో సాంకేతిక కారణాలతో చిన్న, సన్నకారు రైతులు, చిన్నాచితక ఫ్లాట్ల యజమానుల కు ఇచ్చే అరకురా నష్టపరాన్ని కూడా తాత్సారం చేయడం సమంజసం కాదని వారన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన జాతీయ రహదారుల నిర్మాణ సంస్థ అధికారుల నిర్లక్ష్యం వలన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని వారన్నారు. వాస్తవానికి జిల్లా అధికారులు ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు సమన్వయంతో భూ బాధితులతో అవగాహన సదస్సు లాంటిది ఏర్పాటుచేసి సమస్యను పరిష్కరించాల్సింది పోయి నాన్చివేత ధోరణి చేసి సమస్యను జటిలం చేశారని. ఇప్పటికైనా తాత్సారానికి కారణం ఏదైనప్పటికీనీ, జరిగిన పొరపాటును సవరించుకుని, యుద్ధ ప్రాతిపదికన భారత్ మాల భూ బాధితులకు బహిరంగ మార్కెట్ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని అన్నారు .భూబాధితుల సమస్య ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వేగవంతంగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భారత్ మాల బాధితులు వంశీచందర్ రెడ్డికి శ్రీహరికి వినతిపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి బీ రవికుమార్, సిపిఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి కొండన్న, భారత్ మాల రైతులూ, ప్లాట్ల యజమానులూ రంకుల రామలింగమ్, ప్రసాద్, చిన్నదాసరి నర్సిములు, శెట్టిపల్లి వెంకటప్ప, జి శేఖర్, బుక్క శంషుద్దీన్, సీ.వెంకటప్ప కాకప్ప,సలీం, వడ్వాట్ గోకురప్ప, తిర్లాపురం వెంకటప్ప, సి.గోవిందు, మరికల్ దామోదర్ రెడ్డి, గొల్ల రాములు ,సీ.రాములు, సీ. కిష్టప్ప తదితర భూబాధితులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చూస్తుంది

### - జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పి చైర్ పర్సన్ సరితా తిరుపతయ్య




**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో సంస్కార్ పాఠశాల యందు టి ఎస్ యు టి ఎఫ్ జోగులాంబ గద్వాల్ జిల్లా కమిటీ విస్తృత సమావేశం కె.తిప్పన్న అధ్యక్షత న నిర్వహించడం జరిగింది ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా చైర్మన్ సరితా తిరుపతయ్య- వాయిస్ ఆఫ్ తెలంగాణ సంపాదకులు మాణిక్య రెడ్డి. హాజరు కావడం జరిగింది జిల్లా చైర్మన్ సరితా తిరుపతయ్య మాట్లాడుతూ విద్యా విషయంలో మన జిల్లా బాగా వెనకబడి ఉంది ఈ పాపం గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలే అని, కనీసం పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించలేక పోయాయి,స్కావెంజర్స్ ని తొలగించి పాఠశాలల పారిశుధ్యం గాలికి వదిలేసి ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సమస్యలు ఉన్నాయి ఉపాధ్యాయులకు కూడా ఎన్నో సమస్యలు ఉన్నాయి 317 జీఓ వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ఒక కమిటీ వేయడం జరిగింది దానికి అధ్యక్షత దామోదర రాజనర్సింహ ఉన్నారు వీలైనంత వరకు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుంది అని తెలియ జేయడం జరిగింది ఇట్టి సమావేశానికి ప్రజా సంఘాల ప్రాధినిదిగా మధు బాబు టీఎస్‌యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి గోపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్, కోశాధికారి చక్రధర్, సీనియర్ నాయకులు రామన్ గౌడ్, స్వామి, జిల్లా కార్యదర్శులు రమణ, చంద్రకాంత్, బీసన్న, కుమార్ నాయుడు, రాజశేఖర్, తిమప్ప, హుస్సేన్, తిలక్ ఉపాధ్యాయ మిత్రులు పాల్గొనడం జరిగింది.

# క్రీడల పట్ల యువత మక్కువ పెంచుకోవాలి : యువనేత చించోడు అభిమన్యు రెడ్డి




**రాజాపూర్, మేజర్ న్యూస్:** యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని, క్రీడారంగం లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని బీఆర్ఎస్ యువ నేత చించోడు అభిమన్యురెడ్డి అన్నారు. ఆదివారం రాజాపూర్ మండలంలోని దొండ్లపల్లి గ్రామంలో అభిమన్యు యువసేన ఆధ్వర్యంలో ఉమ్మడి బాలానగర్ 6వ మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ప్రారంభించారు. ఆయనతో పాటు రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అన్మగళ్ల నర్సింహులు , బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు. అనంతరం యువనేత అభిమన్యు రెడ్డి మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు, క్రీడలతో శారీరిక, మానసిక ఉల్లాసం, స్నేహాభావం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మీదేవి రంజిత్ గౌడ్, కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బోయ శ్రీశైలం, రామకృష్ణ గౌడ్, వెంకటయ్య, రాచమల్ల యాదగిరి, పొలమోని లింగం, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మాంటిస్సోరిలో స్కూల్ డే సంబరాలు





**అల్లంపూర్ మేజర్ న్యూస్:** స్థానిక అలంపూర్ మాంటిస్సోరి పాఠశాలలో రంగురంగుల తోరణాలతో, విద్యుత్ దీపాలతో అలంకరించి ఎంతో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య విశిష్ట అతిథిగా యమ్,యల్,సి చల్లా వెంకటరామి రెడ్డి, స్థానిక యం.ఎల్.ఏ విజయుడు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకలో విద్యార్థులు ప్రదర్శించిన స్వాగతనృత్యం మంత్ర ముగ్ధులను చేసింది . ఈ వేడుకలో అతిథులు పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, బెస్ట్ స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్, అకాడమిక్ ఎక్సలెంట్ బహుమతులు అందజేశారు. ఎమ్మెల్సీ చల్లా వెంకటరామి రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ, సృజనాత్మకత, నైతిక విలువలు కలిగి ఉండాలని అప్పుడే ఉన్నత విజయాలు సాధిస్తారని అందుకు నెలవైనది మన పాఠశాల కాబట్టి అందరూ సమయాన్ని సద్వినియోగం చేసుకొని మీ జీవితాలను చక్కగా మార్చుకోవాలని సూచించారు.అలంపూరు యం.ఎల్.ఏ, విజయుడు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక విలువలు కలిగి ఉండాలని ఎక్కడికి వెళ్ళినా మన సంస్కృతి సాంప్రదాయాలకు విలువ ఇవ్వాలని అన్నారు. ఎమ్మెల్సీ చల్లా వెంకటరామి రెడ్డి ఒత్తిడిలేని విధంగా విద్యనందిస్తున్న పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవి ప్రకాశ్ మాట్లాడుతూ చక్కటి చదువుతోపాటు, సృజనాత్మకను వెలికితీసే విధంగా పాఠశాల కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని ఈ విషయంలో మాపై నమ్మకాన్ని ఉంచిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా విద్యార్థులు కూడా ప్రతిభను చూపించడానికి ప్రయత్నిస్తే వారికి తగిన ప్రోత్సాహం తమ నుండి లభిస్తుందని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి శ్రీ పి. నాగలక్ష్మి ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చుకొని , ఆది నుండి ఎంతో శ్రద్ధగా కార్యక్రమాన్ని తిలకించి విజయవంతం చేసిన తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఎంతో సజావుగా సాగడానికి కృషి చేసిన విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను అభినందించారు.

## జాతీయ సైన్స్ దినోత్సవ రాష్ట్రస్థాయి పోటీలో డోకుర్ విద్యార్థి సాయి చరణ్ తేజ



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** జాతీయ సైన్స్ దినోత్సవ రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డోకూర్ విద్యార్థి చరణ్ తేజ్ విజయకేతనం. పర్యావరణ పరిరక్షణ ప్లాస్టిక్ రహిత ప్రపంచం అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖన పోటీలో ఈ నెల 12వ తేదీన జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించగా అందులో భాగంగా డ్రాయింగ్ కాంపిటీషన్ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డోకూరు పాఠశాల విద్యార్థి సాయి చరణ్ తేజ్ గెలుపొంది, రీజినల్ సైన్స్ సెంటర్ వరంగల్ నందు ఈనెల 28 తేదీన జాతీయ సైన్యం దినోత్సవ రోజు జరిగే కార్యక్రమంలో రాష్ట్ర అధికారుల చేతుల మీద బహుమతి అందుకోబోతున్న సందర్భంగా సాయి చరణ్ తేజ్ కు ప్రధానోపాధ్యాయులు బలరాం, గైడ్ టీచర్ చందన, గుమ్ముడాల చక్రవర్తి గౌడ్, మరియు పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

## 29న పద్మశ్రీ అవార్డు ప్రకటిత ప్రముఖులకు సన్మానం



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** భారత ప్రభుత్వం వారు ఇటీవల పద్మశ్రీ అవార్డు ప్రకటిత ప్రముఖు లకు జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక తరుపున ఈనెల 29న ఉదయం 11:00 గంటలకు గద్వాలలోని బాలభవన్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షులు ఆచార్య జి.చెన్నకేశవ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరణ, ఆహ్వానమును ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గద్వాల పట్టణంలోని కవులు డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులు, మేడిచర్ల హరి నాగభూషణం, సపారె. శంకర్, డి. హరిబాబు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన వెన్నచర్ల విద్యార్థిని



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా రాష్ట్రస్థాయిలో నిర్వహించిన కవితల పోటీలలో పెద్దకొత్తపల్లి మండలం వెనిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని దీపికకు కన్సోలేషన్ బహుమతి లభించిందని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఒకసారి వాడిపడేసే ప్లాస్టిక్ వద్దు అనే అంశంపై దీపిక కవిత రాసి వినిపించడం జరిగింది. విద్యార్థి దీపికను మరియు దీనికి తోడ్పాటు అందించిన గైడ్ టీచర్ రాజశేఖర్ రావును జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు ప్రత్యేకంగా అభినందించారు.

## 27 న లింగాలలో బిజెపి విజయ సంకల్ప యాత్ర

### - అచ్చంపేట ప్రభారి జగదీష్ రెడ్డి



**లింగాల, మేజర్ న్యూస్:** ఈనెల 27న లింగాలలో జరుగు బీజేపీ విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని అచ్చంపేట ప్రభారి కొసిరెడ్డి జగదీష్ రెడ్డి అన్నారు. ఆదివారం లింగాలలో విజయ సంకల్ప యాత్ర గోడ ప్రతులను విడుదల చేశారు. బిజెపి మండల అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో సుస్థిర పాలన బిజెపితోనే సాధ్యమని అన్నారు. దేశంలో మోడీ హవా కొనసాగుతున్నదని రాబోయే ఎన్నికల్లో మూడవసారి మోడీ సాధ్యంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామారెడ్డి జాయింట్ కిల్లర్ కాటేపల్లి వెంకట రమణా రెడ్డి వస్తున్నారని అన్నారు. విజయ సంకల్ప యాత్ర విజయవంతం చేయాలని బిజెపి శ్రేణులను సూచించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మొక్తాల రేనయ్య , బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండికారి బాలాజీ , బీజేపీ నేత అశోక్ , లింగాల మండల బీజేపీ నాయకులు గువ్వని నవీన్, మహేష్,విష్ణు, శివలు పాల్గొన్నారు.

## బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో కొనసాగుతున్న పనులు

### - స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులకు ఇబ్బందులు - శివరాత్రిలోపు పనులు పూర్తయ్యేనా?





**అల్లంపూర్ మేజర్‌న్యూస్:** దక్షిణ కాశీగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు గత ఐదు రోజుల నుండి బాల బ్రహ్మేశ్వర స్వామి ప్రధాన ఆలయంలో రాతి బండ పరుపుల కొరకు కేంద్ర ఆర్కలాజికల్ అధికారులు పనులను ప్రారంభించారు. స్వామివారి ఆలయంలో పనులు జరుగుతూ ఉండడంతో వివిధ దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకోలేక పోతున్నారు. స్వామివారి ఆలయంలో భక్తులు అభిషేకం చేస్తామని అనేక కోటి ఆశలతో దూర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ నిరాశకు గురవుతున్నారు. ముందుగా పనులు జరుగుతున్నట్లు ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి సమాచారం ప్రచారం చేయకపోవడం చాలా బాధాకరమని భక్తులు దేవాలయ అధికారులపై మండిపడుతున్నారు. ఎంతో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన మాకు కనీసం స్వామివారికి దగ్గరుండి స్వామివారిని దర్శించుకోలేని పరిస్థితి నెలకొందని అన్నారు. బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో చేపడుతున్న పనులను శివరాత్రి తర్వాత చేపట్టింటే బాగుండేదని కొంతమంది భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో సుదూర ప్రాంతం నుంచి వచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకుందాం అన్న స్వామివారి ఆలయంలో మొక్కులు తీర్చుకోలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. స్వామికి హారతి తప్ప భక్తులకు దర్శనం కరువు బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న పనుల వల్ల భక్తులకు అనేక ఇబ్బందులు నెలకొన్నాయి స్వామివారి ఆలయంలో ఉదయం మహా మంగళహారతి మధ్యాహ్నం స్వామివారికి నైవేద్యం రాత్రి మహా మంగళహారతితో ఆలయఅర్చకులు చేస్తున్నారు తప్ప వచ్చే భక్తులకు స్వామివారిని లింగ దర్శనం దర్శించుకునే భాగ్యం అధికారులు కల్పించలేకపోతున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో భక్తితో మహామండలం అర్ధమండలం శివమాల ధరణ ధరించిన శివ స్వాములకు గత మూడు రోజుల నుండి స్వామివారి లింగ దర్శనం ఇవ్వకపోవడం ఎంతో బాధాకరమని శివ స్వాములు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలాదిమంది శివ స్వాములు ప్రతిరోజూ బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకోవడానికి వస్తున్నారని కనీసం సాయంకాలం పూట శివ స్వాములకు స్వామివారి లింగ దర్శనం లేకపోవడంతో ఎంతో ఆవేదనకు శివ స్వాములు గురవుతున్నారని శివ స్వాములు చర్చించుకుంటున్నారు. 41 రోజు ఎంతో పవిత్రంగా ఉండే శివ స్వాములు ప్రతిరోజూ ఎంతో పవిత్రంగా పూజలు చేసి స్వామివారిని దర్శనం చేసుకుందామంటే బాలబ్రహ్మేశ్వర ఆలయంలో శివ స్వాములకు కూడా లింగ దర్శనం లేకపోవడం చాలా బాధాకరం అని కనీసం శివ స్వాముల కైనా సాయంకాలం పూట లింగ దర్శనం ఇవ్వాలని దేవాదాయ అధికారులను శివ స్వాములు కోరుతున్నారు.

## పియూలో జాతీయ సైన్స్ దినోత్సవ సదస్సు - 27న ముఖ్య వక్తగా ఐ ఐ సిటీ., డైరెక్టర్ డా. శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలనవారు యూనివర్శిటీ లో ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విభాగం అధ్వర్యంలో ఈ నెల 27 ,28న జరిగే రెండు రోజుల జాతీయ సదస్సుకు కీనోట్ స్పీకర్గా ఎస్ ఈ సిటీ డైరెక్టర్ డా. శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యఅతిథిగా ఉపకులపతి ప్రొ.ఎల్బీ లక్ష్మీకాంత్ రాథోడ్, అతిథులుగా రిజిస్ట్రార్ ప్రొ. పిండి పవన్ కుమార్. డా. మధుసుధన్ రెడ్డి, అకాడమిక్ సెల్ డైరెక్టర్లుహాజరవుతారాని ఆదివారం ఓ ప్రకటనలో కన్వీనర్ డా.కె. శ్రీధర్ రెడ్డి తెలపారు. జాతీయ సదస్సు' కెమిస్ట్రీ ఫర్ సస్టైనబుల్ ఫ్యూచర్" అనే అంశంపై ప్రసంగించడానికి ఐఐఎస్ఈఆర్ కేరళ, ఐఎస్ ఈ కర్ణాటక విఎస్ఎస్ యూటీ– ఒరిస్సా, ఐఐసిటీ– హైదరబాద్‌ల నుండి శాస్త్రవేత్తలు పాల్గొంటారని తెలిపారు. సదస్సులో భవిష్యత్తులో మానవాళి వెదుర్కొబోయే సమస్యలకు మపరిస్కార మార్గాలకై వారు చేసిన పరిశోధన అంశాలపై చర్చిస్తారు. సదస్సుకుదేశం నలుమూల లనుంచి విద్యావేత్తలు, ఇండస్ట్రియల్ పర్సన్స్, స్కాలర్స్ ,విద్యార్థులు హాజరవుతారు. కార్యక్రమంలో కో–కన్వీనర్స్ కె. రామ్ మోహన్, ఎస్. రాకుమార్ , సిద్ధురావు గౌడ్, డా. పండుగ రామరాజు, ఎచ్. జ్ఞానేశ్వర్, సత్యం, రాజువేందర్, శంకర్ లు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పక్షపాతి శ్రీనివాస్ రెడ్డి

### - కలం వీరులకు మంచి రోజులు - ఉమ్మడి జిల్లా టీయూడబ్ల్యూజే ఐజేయూ మాజీ ఉపాధ్యక్షులు బి.కొండన్న యాదవ్

**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జర్నలిస్టుల సమస్యలపై దశాబ్దాల కాలం పోరాటాలు చేస్తున్న టీయూడబ్ల్యూజే ఐజేయూ జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని ఉమ్మడి జిల్లా టీయూడబ్ల్యూజే ఐజేయూ మాజీ ఉపాధ్యక్షులు బి.కొండన్న యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలు శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో పరిష్కారమవుతాయని కలం వీరులకు మంచి రోజులు వచ్చాయని శ్రీనివాస్ రెడ్డి ఎంపిక కు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఉపాధ్యక్షులు బి.కొండన్న యాదవ్ మాట్లాడుతూ సౌమ్యుడు, నిగర్వి, నిరాడంబరుడు అయిన శ్రీనివాసరెడ్డి ప్రతి జర్నలిస్టు పిలిస్తే పలికే వ్యక్తిత్వం కలిగిన జర్నలిస్టు నాయకుడని, గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీడియా అకాడమీ చైర్మన్ గా చేసిన అనుభవాన్ని ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్‌గా నియమించడం జరిగిందన్నారు. ప్రతి జర్నలిస్టుల కష్టాలను ఎరిగిన నాయకుడిని చైర్మన్ గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కి యూనియన్ జిల్లా అధ్యక్షుడు మధుగౌడ్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి మాధవరావు, యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు నోముల రవీందర్ రెడ్డి, కొంతం ప్రశాంత్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బొలమోని రమేష్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు కొండన్న యాదవ్, సీనియర్ పాత్రికేయులు మాల్యాల బాలస్వామి, పొర్ణరెడ్డి, ఊషన్న, పోలిశెట్టి బాలకృష్ణ, స్టాఫ్ రిపోర్టర్ రాజు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు నవీన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శివ, స్టాప్ రిపోర్టర్లు కృతజ్ఞతలు తెలిపారు.

## ఈ మట్టిలో మాణిక్యాలు ఎన్నో ఉన్నాయి - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** మహబూబ్ నగర్ మట్టిలో ఎన్నో మాణిక్యాలు ఉన్నాయి అని, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారు. పాలమూరు క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచందర్ రెడ్డి గారి తో పాటు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు మన జిల్లాకు సెపరేట్ టీం లేకపోవడం వల్ల భారీ ఎత్తున మహబూబ్ నగర్ జిల్లా క్రీడల్లో నష్టపోయిందని, అందుకే ఆ నష్టాన్ని పూడ్చేందుకు ఇక మహబూబ్ నగర్ నుంచి కూడా ఉత్తమ క్రీడా కారులను పరిచయం చేయడం కోసం అన్ని రకాలుగా క్రీడా అభివృద్ధి కి బాటలు వేయడానికి శ్రీకారం చుట్టామని, అందులో భాగంగానే 15 కోట్ల రూపాయల తో హైదరాబాద్ జింఖానా మైదానం తరహాలో, అంతర్జాతీయ ప్రమాణాలతో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో క్రికెట్ మైదానాన్ని ఏర్పాటు చేస్తాం అని, ఇక్కడ ఉన్న క్రీడాకారులకు అంతర్జాతీయ ప్రమాణాలతో శిక్షణ ఇచ్చే విధంగా శిక్షకులను ఏర్పాటు చేసి రాబోయే రోజుల్లో ప్రతి టీం లో మన క్రీడాకారుడు ఉండేవిధంగా అన్ని రకాల సదుపాయాలు కల్పించే బాధ్యత తీసుకొంటామని ఆయన అన్నారు. క్రికెట్, కబాడి, వాలీబాల్ క్రీడల్లో పాలమూరు క్రీడాకారుల్లో అసాధారణ ప్రతిభ దాగి ఉంది అని వారికి కావాల్సిన అన్ని రకాల ఇన్పుట్స్ ను అందించి మహబూబ్ నగర్ కీర్తిని ప్రపంచానికి పరిచయం చేస్తాం అని ఆయన చెప్పారు. ఈ రోజు పాలమూరు క్రికెట్ టోర్నమెంట్ ఆడిన ప్రతి క్రీడా కారుడు విజేతనే అని, ఎవరూ ఓటమి పొందలేదని ఆయన చెప్పారు. అందరూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ఈ పాలమూరు క్రికెట్ టోర్నమెంట్ కు గౌరవాన్ని పెంచారని ఇలాంటి మంచి వాతావరణం క్రీడల్లో ఉండాలి అని ఆయన చెప్పారు. అనంతరం గెలుపొందిన అయ్యప్ప %శ×% , రమేష్ రెడ్డి %శ×% జట్లకు మెమౌంటోలను క్యాష్ బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలమూరు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు గిరిధర్, చక్రధర్ గౌడ్, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, బెక్కరి మధుసూదన్ రెడ్డి, మారేపల్లి సురేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, సతీష్ , చక్రి, రాము తదితరులు పాల్గొన్నారు

## వనపర్తికి అచ్చొచ్చిన ప్రణాళిక సంఘం పదవి

- తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మొదట్లో నిరంజన్‌రెడ్డికి అవకాశం
- మూడవ సారి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా మాజీ మంత్రి డాక్టర్ జి.చిన్నారెడ్డి ఎంపిక
- అదేంటో మరి కాంగ్రెస్ నేతలకంటే బీఆర్ఎస్ నేతల సంబరాలే అధికం



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వనపర్తి నియోజకవర్గ నేతలకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్ష పదవి అచ్చొచ్చినట్లుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 తరువాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి చిన్నారెడ్డి చేతిలో ఓటమిపాలైన సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ని అప్పటి సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేశారు. నిరంజన్‌రెడ్డి 2018వరకు ఆ పదవిలో కొనసాగారు. 2018లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీగా టీఆర్ఎస్ నుండి పోటీ చేసి ఓటమిపాలైన జోగినిపల్లి సంతోష్ కుమార్‌కు రెండవసారి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేశారు. తాజాగా 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా కొనసాగుతున్న మాజీ మంత్రి డాక్టర్ జి.చిన్నారెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా మూడవ వ్యక్తిగా నియమిస్తు ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉంటే కాంగ్రెస్ నేత మాజీ మంత్రి డాక్టర్ జి.చిన్నారెడ్డికి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్ష పదవి రావడం కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేయడంలో తప్పు లేదు కానీ అంతకంటే ఎక్కువగా వనపర్తి బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంబరపడడం విశేషం. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మాజీ మంత్రి డాక్టర్ జి.చిన్నారెడ్డిపై అనుచిత్య వ్యాఖ్యలు చేసిన నేతలు సైతం చిన్నారెడ్డికి పదవి వచ్చిన వెంటనే సోషల్ మీడియాలో శుభాకాంక్షలు చెప్పడం వైరల్ గా మారింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ నుండి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పోటీ చేయగా బీఆర్ఎస్ పార్టీలో అసంతృప్తి , ఆత్మ గౌరవం దక్కడం లేదని ఆ పార్టీ నుండి బయటికి వచ్చి అనూహ్యంగా కాంగ్రెస్ బి ఫాం తో పోటీ చేసి మేఘారెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు. బీఆర్ఎస్ నాయకుల వాట్సాప్ డీపీ లలో మాజీ మంత్రి చిన్నారెడ్డికి శుభాకాంక్షలు వెల్లువెత్తడం కొసమెరుపు.

## 317 జీఓపై అధ్యయనాన్ని స్వాగిస్తున్నాం

### - పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టుమీది భాను ప్రసాద్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** 317 జీఓపై అధ్యయనాన్ని స్వాగతిస్తున్నామని పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టుమీది భాను ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి దామోదర రాజనర్సింహ చైర్మన్ గా ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘాన్ని ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 317 జీవో వలన ఎంతోమంది ఉద్యోగులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని తెలిపారు. భార్య ఒక జిల్లాలో భర్త మరొక జిల్లాలో ఉద్యోగాలు చేస్తూ కుటుంబాలకు దూరంగా ఉంటూ మనోవేదనకు గురవుతున్నారని వివరించారు. ఇప్పుడు ఏర్పడ్డ 317 జీవో అధ్యయన కమిటీ కాలయాపన చేయకుండా అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపే దిశగా తక్షణమే కార్యాచరణ ప్రారంభించాలని ఆయన కోరారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే సహాయం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్:** తాటిపాముల గ్రామం లోని అంబేద్కర్ కాలనీ కి చెందిన మండెపు కురుమన్న నిన్న రాత్రి అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ మేఘన్న చేయూత క్రింద ఆర్థిక సాయం చేయవలసిందిగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి నాయకులను ఆదేశించడం జరిగింది. మరణించిన కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో.. శ్రీరంగాపూర్ మండల బీసీ సెల్ అధ్యక్షులు రాజాగౌడ్ మరియు మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి లిజే ఆశన్న, మరియు మండల ఎస్సీ సెల్ కోశాధికారి బండారు రంజిత్ చేతులు మీదుగా ఐదు వేలు ఆర్థిక సహాయం మేఘన్న చేయూత క్రింద అందించడం జరిగింది. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామని మండల నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు రాజా గౌడ్, మండల ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి జమ్మన్నగారి ఆశన్న , తాటిపాముల గ్రామ అధ్యక్షులు అంకె కురుమన్న,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు రఘు యాదవ్,మరియు తాటిపాముల కాంగ్రెస్ యువ నాయకులు రామచంద్రయ్య, లిఆంజనేయులు, పాల్గొని మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.

# పీఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

### - బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సోమ శేఖర్ గౌడ్, మండల అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప



**కృష్ణ మేజర్ న్యూస్ :** సంప్రదాయ చేతి వృత్తులు, హస్త కళాకారులను బలోపేతం చేయడంతో పాటు ఆర్థికంగా చేయూత అందించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సోమ శేఖర్ గౌడ్, మండల అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప అన్నారు. ఆదివారం సూర్య నేటి దినపత్రికతో మాట్లాడుతూ చేతి, కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారిలో సామర్థ్యం మెరుగుపరిచి ఉత్పాదకత నాణ్యత, ఉత్పత్తులను పెంచడం ఈ పథకం ఉద్దేశమన్నారు. పీఎం విశ్వకర్మ పథకానికి కేంద్ర ప్రభుత్వం 13వేల కోట్లు మంజూరు చేశారన్నారు. ఈ పథకంలో చేరడం వల్ల విశ్వకర్మ సర్టిఫికెట్, ఐడీ కార్డు తో పాటు నైపుణ్యాభివృద్ధి పెంపొందించుకొనుటకు కావలసిన శిక్షణ, టూల్ కిట్స్, రుణ సదుపాయం, డిజిటల్ లావాదేవీలకు ప్రోత్సాహకం, మార్కెటింగ్ చేసుకొనుటకు ప్రభుత్వ మద్దతు లభిస్తుందని అన్నారు. ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకానికి 18 రకాల చేతి కుల వృత్తులు అర్హులు కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, కంసాలి, చాకలి, మంగలి, ఉప్పరి, ఎరుకల, దర్జీ, చీపుర్లు, బుట్టల తయారీ, చెప్పులు కుట్టేవారు, పనిముట్లు, తాళాల తయారీ, శిల్పి, బొమ్మల తయారీ, చేపల వల, దండలు చేసేవారు, తాపీ పని, లాంటి 18 రకాల చేతి కులవృత్తులు వంశ పారంపర్యంగా కొనసాగిస్తున్న వారందరినీ విశ్వకర్మలుగా పిలుస్తూ, వీరందరూ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా వ్యాపారాల ద్వారా కుల వృత్తులు చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక చేయూత అందించనుందన్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారు కుటుంబంలో ఒకరికి మాత్రమే అర్హులని, ఎలాంటి విద్యార్హత లేకున్నా పేరు నమోదు చేసుకోవచ్చన్నారు. కాగా గతంలో పీఎంఈజీపీ, ముద్ర,స్వనిధి ,వంటి పథకాల ద్వారా లబ్ది పొంది ఉండరాదని, కుటుంబంలో ఎవరూ ఒక్కరు ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్న ఈ పథకానికి అనర్హులు అన్నారు. విశ్వకర్మగా పేరు నమోదు కొరకు సమీపంలోని మీ సేవా, కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ఆన్ లైన్ లో లబ్ధిదారులు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, మొబైల్ నెంబరుతో రిజిస్టర్ చేసుకొని నమోదు చేసుకోవాలన్నారు. ఎంపికైన వారికి రెండు రకాలుగా శిక్షణ ఇస్తారని అన్నారు. ప్రాథమిక నైపుణ్యం ద్వారా 5 నుండి 7 రోజులు, అధునాతన నైపుణ్యానికి 15 రోజులు శిక్షణ అందిస్తూ.. శిక్షణా కాలంలో ప్రతి రోజూ రూ.500 రూపాయల భృతి ఇవ్వడంతో పాటు శిక్షణ అనంతరం15 వేల రూపాయల విలువైన టూల్ కిట్లు, ధ్రువీకరణ పత్రం అందజేస్తారు. మూడు విడతలుగా లక్ష, రెండు, మూడు లక్షల వరకు రుణం అందజేస్తారని తెలిపారు. మొదటి విడతలో 5 శాతం వడ్డీతో లక్ష రూపాయల రుణం అందిస్తూ18 నెలల్లో చెల్లించాల్సి ఉంటుందని, రెండో విడతలో రూ.2 లక్షలను అందజేస్తూ 36 నెలల వ్యవధిలో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. దశల వారీగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో అర్హులైన కులచేతి వృత్తులందరికీ లబ్దిచేకూర్చడం ఈ పీఎం విశ్వకర్మ పథకం యొక్క ఉద్దేశ్యం అన్నారు. కాబట్టి అర్హులైనవారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు

## గ్రామ ప్రజలు అభివృద్ధికి సహకరించాలి - ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** గ్రామ ప్రజలందరూ ఐక్యమత్యంతో ఉండి , గ్రామాభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలోని కోట మైసమ్మ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో సామూహికంగా నిర్వహించే పండగలు గ్రామ ఐక్యతను చాటి చెబుతాయని, గ్రామ ఐక్యతకు పండుగలు ప్రతీకగా నిలుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల చదువు క్రమశిక్షణ విషయంలో తల్లిదండ్రులు కఠినంగా వ్యవహరించాలి

### - కొంగళ్ళ కృష్ణయ్య, హ్యూమన్ రైట్స్ కన్సర్వేషన్ మహబూబ్నగర్ జిల్లా ఉపాధ్యక్షుడు



**నవాబ్‌పేట మేజర్ న్యూస్** .క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే పాఠశాలల్లో విద్యార్థుల హెయిర్ స్టైల్ పై, వారి నడవడికపై ఎన్నిసార్లు హెచ్చరించినా, వారిప్రవర్తనలో మార్పు రావడం లేదు. ఉపాధ్యాయులు చూస్తూ, ఏమిచేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటున్నారు. తల్లి దండ్రులకు తమ పిల్లలపై శ్రద్ధ, నియంత్రణ లేకపోతే ఇలానే తయారవుతారు.క్రమశిక్షణ మాటలతో రాదు. కొద్దిపాటి దండన, భయ భక్తులు ఉంటేనే వస్తుంది. పిల్లలకి బడిలో భయంలేదు. ఇంట్లో భయం లేదు. అందుచేతనే సమాజం ఈరోజు భయభ్రాంతులకి గురి అవుతున్నది. వాళ్ళే ఈ రోజుల్లో రౌడీలుగా తిరుగుతున్నారు. భావితరాల పిల్లల కోసం, పిల్లలను మార్చే బాధ్యత మన అందరిపై కలదు.

## దళితులను మోసగించే బిజెపికి ఓటు వేయొద్దు: మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు పిడమర్తి రవి



**పాలమూరు మేజర్‌న్యూస్:** మనువాద రాజకీయాలు చేసే బిజెపికి ఓటు వేయవద్దని మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ తొలి చైర్మన్ పిడమర్తి రవి పిలుపునిచ్చారు. కానున్న మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధన కోరుతూ చేపట్టిన మాదిగలజోడో యాత్రలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఏనుగొండ ఎస్సీ కాలనీలో ఏర్పాటుచేసిన సభలో ఆయన ప్రసంగించారు. మూడోసారి బిజెపి అధికారంలోకి వస్తే దళితులపై దాడులు పెరిగిపోతాయని, రాజ్యాంగ హక్కులు హరించబడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఏబిసిడి వర్గీకరణ విషయంలో కమిటీలతో కాలయాపన చేయడం తప్ప దళితులకు న్యాయం చేయడం లేదన్నారు. తెలంగాణ మొత్తం 17 పార్లమెంటు స్థానాల్లోని మాదిగ ప్రజలంతా బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేయాలని కోరారు. మాదిగలు రాజకీయంగా చైతన్యం అయితేనే పార్టీలు గుర్తింపు ఇస్తాయన్నారు. మాదిగ జనాభా కనుగుణంగా వాటా ఇవ్వాలని, మాదిగలకు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. 12శాతం రిజర్వేషన్ సాధించేవరకు పోరాడాలని, రాజ్యాధికారం సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ, జిల్లా అధ్యక్షుడు బుర్ర సురేష్, నాయకులు రాయి కంటి రాందాస్, సింగిరెడ్డి పరమేశ్వర్, అనుపటి రామస్వామి,దినేష్, సంతోష్, రవికుమార్,రాజు, పాల్గొన్నారు.

## 50 లక్షల పరిహారం ఇవ్వాలి - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.సత్యయ్య



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** పోలేపల్లి సెజ్ ఎవట్రోజన్ ఫార్మా కంపెనీలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికునికి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్రేషియా ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.సత్యయ్య డిమాండ్ చేశారు. ఎవట్రోజన్ కంపెనీలో పనిచేస్తున్న పి.చంద్రశేఖర్ (33), కుటుంబాన్ని ఆదుకోవాలని బాధ్యత కుటుంబ సభ్యులతో కలిసి సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం కంపెనీ ముందు ధర్నా నిర్వహించారు. మృతునికి భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని,బీసీ (వడ్డెర)కుటుంబానికి చెందిన పేద కుటుంబాన్ని యాజమాన్యం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు భాగీ కృష్ణయ్య, మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జ్యోతిర్లింగాల మహా పడిపూజ



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో సూరక్క గీత పురుషోత్తం స్వగృహం లో ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ నిర్వహించారు. పూజలో సంకల్పం కలశపూజ గణపతి పూజ మరియు గౌరీ పూజ నిర్వహించారు. ఒక్కొక్క జ్యోతిర్లింగానికి మహాన్యాస రుద్రాభిషేకంతో అభిషేకములు, అష్టోత్తర శతనామావళి లింగాష్టకం, శివాష్టకం, బిల్వాష్టకం, శరణు ఘోష, తదనంతరం మహా జ్యోతిర్లింగాలకు మహా మంగళహారతి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ స్వాములకు భిక్ష భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి గోపన్ పల్లి, పుట్టపల్లి, రాజోలి, ఇస్రంపల్లి, కౌకుంట్ల, గ్రామ శివ స్వాములు 100 మంది స్వాములు పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమం గోపన్ పల్లి మఠం సురేష్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల గ్రామ ప్రజలు, చెన్నకేశవ స్వామి భజన మండలి సభ్యులు శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బ్రహ్మసూత్ర లింగ మహా పడిపూజ



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని లక్ష్మీవాడ నందు కొచగుడిలోని బ్రహ్మ సూత్ర లింగం దగ్గర గ్రామ మహా పూజ మఠం చంద్రశేఖర్, మఠం రేవంత్ కర కముల చేత మహా పడిపూజ అంగరంగ వైభవంగా జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపాధ్యాయులు నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి దైవభక్తి ఉండాలని , ప్రతినిత్యము శివనామస్మరణ చేయాలని, అష్టాదశ పురాణాలు, ప్రతి ఇంట్లో భవద్గీత రామాయణం తప్పకుండా ఉండాలని తెలిపారు. పిఎంసి మాస్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతినిత్యము ధ్యానము తప్పక చేయాలని, ధ్యానములను ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో పెద్ద ఎత్తున వివిధ గ్రామాల శివ స్వాములు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పూజానంతరం అన్నదాన కార్యక్రమం కుంకుమార్చన జరిగినది.

## నాగర్ కర్నూల్ ఎంపీ సీటును ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ కు ఇవ్వాలి



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఆదివారం ఉదయం ప్రెస్ నోట్ ద్వారా కాంగ్రెస్ పార్టీ యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ నాగర్కర్నూల్ ఎంపీ సీట్లు సంపత్ కుమార్ కు ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఇవ్వాలని సంపత్ కుమార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేశారని చేస్తున్నారని అన్నారు నాగర్కర్నూల్ పార్లమెంట్ స్థానంలో ఉన్న ఆయా నియోజకవర్గాల్లోని ప్రజలు పార్టీ కార్యకర్తలు నాయకులు సంపత్ కుమార్ నాగ విశిస్తున్నట్లు తెలిపారు అధిష్టానం నాగర్కర్నూల్ పార్లమెంట్ స్థానంలో గెలవడానికి అవకాశం ఉన్న సంపత్ కుమార్ నుటి గుర్తించి టికెట్ కేటాయించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ యూత్ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్తోపాటు మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ శాలి పైల్వాన్ తెలుగు చెన్నై యు అనిల్ యు తిరుమల అహ్మద్ షబ్బీర్ షఫీ చాందో రహీం ఖలీల్ పాల్గొన్నారు.

## అన్నదానం నిర్వహించిన శివస్వాములు



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రలోని శ్రీఆంజనేయస్వామి దేవాలయం వద్ద శ్రీశైల మల్లి కార్జున స్వామి, బ్రామరాంభిక దేవి,ధరూర్ వీరభద్రస్వామి ఆశీస్సులతో శివస్వాముల అధ్వ ర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు, భక్తులు,గ్రామస్థులు అధికసంఖ్యలో దాదాపు 3 వేల మంది పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బోయ మల్లన్న (గురుస్వామి),దర్శల్లి, ధరూర్ రవి,చిన్న కిష్టన్న, సీతారాములు, మెడికల్ రవి, బరాస ఆంజనేయులు, జోళ్లు కిష్టన్న, బక్రరవి, గోపిరెడ్డి, జయన్న, గవ్వల సీతారామ్, మున్నా, కృష్ణ, శ్రీను, ఎరుకలి సవారన్న, నాగరాజు ఉన్నారు

## నేడు ప్రజా యుద్ధ నౌక గద్దర్ సంస్మరణ సభ విజయవంతం చేయండి

**కల్వకుర్తి మేజర్ న్యూస్.** ప్రజా యుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభ సోమవారం కల్వకుర్తి పట్టణంలోని పార్థసారథి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు గోపాల్, శేఖర్, సైదులు యాదవ్, అంజి ముదిరాజ్, మాలిక్, ఎస్డి అబ్దుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్దర్ కూతురు వెన్నెల, ఎమ్మెల్యే లు నారాయణరెడ్డి, వంశీ కృష్ణ, ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ప్రొఫెసర్ కాసిం, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, బీజేపి నేత ఆచారి, ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ, మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ తదితరులు హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు, కళాకారుడు జగన్ బృందం చే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గద్దర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## జిల్లా స్థాయి కోలాట పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన అంబట్ పల్లి



**లింగాల ,మేజర్ న్యూస్:** జిల్లా స్థాయి కోలాట పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి అంబటిపల్లి బృందం ప్రథమ స్థానం పొందడం పట్ల సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి మాజీ సర్పంచ్ రవిశంకర్ బంగారయ్య మన్సూర్ సాయి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో అంబటి పల్లి కోలాట బృందం ప్రథమ బహుమతి గెలుపొంది ప్రశంస పత్రాన్ని, ట్రోఫీ, నగదు బహుమతిని అందుకున్నారు. ప్రాచీన సంస్కృతి సంప్రదాయాల పరిరక్షిస్తూ రాబోవు తరాలకు వాటిని అందించడానికి గ్రామీణ ప్రాంతాలలో ఆటపాటలతో కూడిన కోలాటం లో శిక్షణ ఇస్తున్నట్టు మాస్టర్లు శశి కుమార్, శివారెడ్డి తెలిపారు కోదాడ ప్రదర్శనలో ప్రథమ స్థానం రావడం పట్ల తమ బాధ్యత మరింత పెరిగిందని ఆసక్తి ఉన్న వారికి కోలాటంలో మెలుకువలు నేర్పించనున్నట్లు వెల్లడించారు. వివరాలకు శశి కుమార్ సెల్ నెంబర్ 9704051164 ,శివారెడ్డి 8185916078 లకు సంప్రదించాలని కోరారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాలెం శ్రీ తోటపల్లి సుబ్రహ్మణ్య మెమోరియల్ పాఠశాలలో విద్యను అభ్యసించిన 1997,98 పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పాలెం శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పాలెం ప్రదాత శ్రీ తోటపల్లి సుబ్రహ్మణ్య శర్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన పూర్వ విద్యార్థులు బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో తమకు చదువులు చెప్పిన గురువులను ఘనంగా సాల్వాలతో సన్మానించారు అనంతరం విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను ఉపాధ్యాయులతో కలిసి పంచుకున్నారు 25 సంవత్సరాల తర్వాత తాము చదువుకున్న గ్రామంలోనే మళ్లీ కలవడం ఎంతో ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లక్ష్మణరావు ధర్మ వరప్రసాద్ బాబయ్య శివ యాదగిరి తదితరులున్నారు

## యువకుని ఆత్మహత్య



**మద్దూరు మేజర్ న్యూస్ :** క్షణికా వేశంతో నరేందర్ (17) ఇంటర్ విద్యార్థి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నారాయణ పేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. శనివారం రోజు రాత్రి ఆలస్యంగా ఇంటి రావడంతో తల్లి అనిత మందలించింది. ఆదివారం రోజు ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఫ్యాన్కు ఉరి వేసుకున్నాడు. వెంటనే 108 అంబులెన్స్ లో నారాయణపేట జిల్లా ఆస్పత్రికి తరలించగా అక్కడ డాక్టర్లు మృతి చెందినట్లు తెలిపారు.కుమారుడు సాక.నరేందర్ క్షణికా వేశంతో ఆత్మహత్య చేసుకున్నాడు అనీ ఏలాంటి అనుమానం లేదని తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రంలాల్ తెలిపారు.

## టిఎన్జీవో తాలూకా నూతన కమిటీ ఎన్నిక



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్న్యూస్:** జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్ లో జరిగిన నాగర్ కర్నూల్ తాలూకా కార్యవర్గ ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని కగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా సయ్యద్ నసీర్ , కార్యదర్శిగా ఎం సురేష్ కుమార్ కోశాధికారిగా బి.యాదగిరి అసోసియేట్ ప్రెసిడెంట్ కే.రామకృష్ణ ఉపాధ్యక్షులు గా శివానందరెడ్డి, డి. మురళి, ఎన్ లక్ష్మీ కుమారి, మరియు సంయుక్త కార్యదర్శులుగా టి చంద్రశేఖర్, ఎండి మాసూమ్ సి రాధ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కే. స్కైలాబ్, ప్రచార కార్యదర్శి డి సురేందర్ రెడ్డి, ఈసీ మెంబర్లుగా కే జీతం ప్రతాప్ రెడ్డి, పి హేమలత, ఎన్ భార్గవ్ సాగర్, వి రజతమ్మ లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు భవాండ్ల వెంకటేష్, కార్యదర్శి ఆర్ లక్ష్మణ్, జిల్లా కోశాధికారి ఎండి. షర్ఫుద్దీన్, సంయుక్త అధ్యక్షులు, సత్యనారాయణ యాదవ్, సంయుక్త కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి ప్రస్తుత నాగర్ కర్నూల్ యూనిట్ అధ్యక్షులు శ్రీ జె రాఘవేందర్ , కొల్లాపూర్ యూనిట్ అధ్యక్షులు జీకే వెంకటేష్, మరియు జిల్లా, తాలూకా కార్యవర్గ సభ్యులు రెడ్డి రామ్, షేక్ కరీముల్లా, ఈశ్వరాన్న , కలెక్టర్ కార్యాలయ సిబ్బంది బాలరాజ్, కరుణాకర్, తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొల్లూరులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నవాబ్పేట మేజర్న్యూస్ :** నవాబుపేట మండలం కొల్లూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-2006 పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు కొల్లూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వాసుదేవ్ రెడ్డి లక్ష్మన్ మజర్ పాష సుధాకర్ ఎరన్న మజర్ ఉల్లా సత్యనారాయణ రెడ్డి మాధవి ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గణేష్ బాలరాజు నరేష్ మల్లికార్జున్ ,పాండు కృష్ణ కుమార్ కృష్ణ జి. కృష్ణ నరేందర్ యాదయ్యా నర్సింహులు బాలరాజు శ్రీను శ్రీనివాస్,వెంకటేశ్ శ్రీశైలం రవి కుమార్ పి.ఆంజనేయులు షాబాద నరసింహులు మల్లేష్ సత్యం ఆంజనేయులు నవత,పుష్పాలత శ్వేత మహేశ్వరి సునీత అలవేలు సుమతి శశికల రమాదేవి,జయమ్మ ,రజిత,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ల పందెం స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు





**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని కర్రేవుపల్లి గ్రామ శివారులో నిన్న సాయంత్రం తొమ్మిది గంటల ప్రాంతంలో ఏడుగురు వ్యక్తులు డబ్బులు పందం పెట్టుకొని కోడిపందాలు ఆడుతుండగా పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి ఏడుగురు వ్యక్తులను పట్టుకోవడం జరిగింది. వారి వద్ద నుండి నాలుగు కోడి పుంజులను, తొమ్మిది కోళ్ల కత్తులను, ఏడు.సెల్ ఫోన్లను, ఏడు. బైకులను, ఏడు వేల ఏడు వందల రూపాయలు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది అని తెలిపారు.పట్టుబడిన వారి వివరాలు ఈ.గోవర్ధన్ గౌడ్, పంచలింగాల గ్రామం.జి. శివన్న, కొండదొడ్డి గ్రామం. బి. నర్సిములు , భూత్పూర్ గ్రామం. పి చెన్నప్ప, కాట్రేవుపల్లి. జి వెంకటేష్, పులిమామిడి.జి రమేష్, పులిమామిడి. యం.డి లియాకత్ అలీ, మక్తల్. గురు వ్యక్తులపై గేమింగ్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని మక్తల్ హెడ్ కానిస్టేబుల్ లాల్ సింగ్ తెలిపారు.

## షాదిఖానాను ఉపయోగంలోకి తెద్దాం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** ఉమ్మడి రాష్ట్రం లో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 1999 వ సంవత్సరం నిర్మాణం చేసిన ఉర్దూ గర్ /షాదీఖానా ఫంక్షన్ హాల్‌ను ఈరోజు స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి పాండు, మైనారిటీ నాయకులతో కలిసి. షాదిఖానాను పరిశీలించారు. షాదిఖానా శిథిలావస్థలకు గల కారణాలను ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి పాండుని అడిగి తెలుసుకున్నారు. షాదిఖానా ప్రారంభించిన కొన్ని సంవత్సరములు నిర్విరామంగాఎందరికో ఉపయోగపడింది అని కొన్ని కారణాల చేత షాదిఖానాను మైనారిటీ విద్యాసంస్థ కోసం ఉపయోగించుకునేందుకు మైనారిటీ స్కూల్‌ను ఈ యొక్క షాదీఖానాలో నిర్వహించడం జరిగిందని, రెండు మూడు సంవత్సరాల తర్వాత ఇక్కడ నిర్వహిస్తున్న మైనార్టీ స్కూల్‌ను ప్రైవేటు భవనంలోకి మార్చడం చేత అప్పటినుంచి ఇది నిరుపయోగంగా మారిపోయి, పర్యవేక్షణలోపం చేత షాదిఖానా శిథిలావస్థకు చేరిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి పాండు, మైనారిటీ నాయకులు అవాజ్ బీన్ అహ్మద్, జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సాదుల్లా, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, హనీఫ్ అహ్మద్, షోయబ్ అలి తదితరులు పాల్గొన్నారు

## బిజెపితో ప్రజలకు ఒరిగిందేమీ లేదు

### - బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** బిజెపితో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, అనవసరంగా గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరుకు బిజెపి ప్రభుత్వం ఒక కొత్త ప్రాజెక్టు తెచ్చిన పాపాన పోలేదన్నారు, 10 సంవత్సరాలు కేంద్రంలో బిజెపి ఉన్నప్పటికీ జిల్లాలో వేలాది మంది ఉన్నత చదువులు చదివి కూలీలుగా మారారని మండిపడ్డారు, బిజెపి కేవలం మతోన్మాదలను విద్వేషాలతో నింపి పదవులు పొందాలని చూస్తున్నారన్నారు, బిజెపి నాయకులు కాంగ్రెస్ నాయకులపై చేసే విమర్శలు మానాలని, లేదంటే కాంగ్రెస్ కార్యకర్తలు సంకల్ప యాత్రను అడ్డుకుంటామని హెచ్చరించారు, ఉమ్మడి పాలమూరు జిల్లాలో రెండు ఎంపీ సీట్లు కాంగ్రెస్ గెలుస్తాయని రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని కాయితి విజయ్ కుమార్ రెడ్డి అన్నారు, ఈ సమావేశంలో నాయకులు మిరియాల శ్రీనివాస్ రెడ్డి, పుస్తకాల రాహుల్, శ్రీధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బీస బాలరాజు, జంగయ్య గౌడ్, బండి సుదర్శన్, భరత్, మాలిక్ తదితరులు ఉన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగాలు భర్తీ

నాగర్ కర్నూలు,మేజర్ న్యూస్: నాగర్ కర్నూల్ జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రకటనకై కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, నాగర్ కర్నూల్ వారి ఆదేశానుసారము జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో 83 కి పైగా ఉన్న వివిధ రకాల ఖాళీలు కలిగిన ఉద్యోగాలను ఒక సంవత్సరం కొరకు కాంటాక్ట్ పద్ధతిలో భర్తీ చేయుటకు ప్రకటన జారి చేయడం జరిగినదని జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్డులు దరఖాస్తు చేసుకొనుటకు వివరాలకు www.nagarkurnool.telangana.gov.in వెబ్సైట్ నందు పొందవచ్చు అన్నారు వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయము, కొల్లాపూర్ చౌరస్తా దగ్గర గల. కలెక్టరుకార్యాలయంనాగర్ కర్నూల్ యందు దరఖాస్తు చేసుకొనుటకు తేది: 26-02-2024 నుండి28.02.2024 సాయంత్రం 5.00 గంటల వరకు. (అన్ని పని దినాలలో) దరఖాస్తులు తీసుకోబడునని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా వైద్య ఆరోగ్య శాఖ నాగర్ కర్నూలు జిల్లా లోని గతంలో ఇచ్చిన నోటిఫికేషన్లను ఎలక్షన్ కోడ్ కారణంగా రద్దు కావడం వలన ఇట్టి పోస్టులతో సహా మరికొన్ని పోస్టులను జతపరుస్తు నూతనంగా మరియొక నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగినదన్నారు. తేది: 26/02/2024 నుండి 28/02/2024 వరకు %×ణూజ% నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ గారి కార్యాలయం నందు గల వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు తమరు దరఖాస్తులను సమర్పించగలరు. అర్హత కలిగిన అభ్యర్తులు దరఖాస్తు చేసుకొనుటకు వివరాలకు www.nagarkurnool.telangana.gov.in సంప్రదించాలని ఆయన సూచించారు. దరఖాస్తుదారులు ఈనెల 26వ తేదీ నుండి 28వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

# మూడవసారి ప్రధానిగా నరేంద్ర మోడీని గెలిపించాలి

### - బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమారి బంగారు శృతి



వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీని మూడవసారి దేశ ప్రధానిగా గెలిపించాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి అన్నారు. బిజెపి కృష్ణమ్మ క్లస్టర్ విజయసంకల్పయాత్రలో భాగంగా ఆదివారం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పదేళ్ల పాలనలో కేంద్ర మంత్రులు గాని వారి వ్యక్తిగత సిబ్బంది, బ్యూరో క్రాట్స్ పైన కానీ ఒక్క అవినీతి ఆరోపణలేని స్వచ్ఛమైన పాలన నరేంద్ర మోది కె సాధ్యమని ఆమె పేర్కొన్నారు. వనపర్తి ప్రజల చిరకాల వాంఛ అయిన రైల్వే లైన్ కొరకు ప్రధాని నరేంద్ర మోడీ డోర్నకల్ నుండి గద్వాల్ వరకు రైల్వే లైన్ సర్వే కోసమై రూ.703 కోట్ల నిధులు విడుదల చేశారని, రూ.5530 కోట్ల నిధులతో రైల్వే లైన్ నిర్మాణం పూర్తి కాబోతున్నదని, నాగర్ కర్నూల్ పార్లమెంటులో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, కొల్లాపూర్ లో ఆసియా ఖండంలోనే మొట్టమొదటి కేబుల్ బ్రిడ్జి సోమశిలటు సిద్దేశ్వరం కేంద్ర ప్రభుత్వం నిర్మించబోతున్నదని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ చుట్టూ రీజనల్ రింగ్ రోడ్డుకు అయ్యే వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం భరించనున్నదని, రీజనల్ రైల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సర్వే చేపట్టిందని, తెలంగాణ రాష్ట్రంలో నాలుగు పార్లమెంటు సభ్యులు గెలిస్తే రూ.9 లక్షల కోట్ల కేంద్ర నిధులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం 17 బిజెపి ఎంపీలు గెలిస్తే తెలంగాణ రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో ప్రజలంతా ఆలోచించి ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ నినాదంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడవసారి ప్రధాని కావడానికి మద్దతుగా నిలబడాలని, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ఆమె కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు హామీ గాని 420 కల్లబొల్లి హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ డిసెంబర్ 9 తారీకు ప్రమాణస్వీకారం చేసిన వెంటనే క్వింటల్ వడ్లకు రూ.500 బోనస్, రెండు లక్షల రూపాయల రుణమాఫీ, 15 వేల రైతుబంధు, ఫిబ్రవరి మొదటి తారీఖున గ్రూప్ వన్ నోటిఫికేషన్, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా జాబ్ క్యాలెండర్ వంటి కల్లబొల్లి కబుర్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలలైనా ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మూసీ నదిలో వేసినట్లేనని ఆమె పేర్కొన్నారు. పాత్రికేయ సమావేశంలో యాత్ర ఇంచార్జ్ నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, పార్లమెంట్ ప్రబారి ఎడ్ల అశోక్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి , వనపర్తి యాత్ర ప్రముఖ్ బి. శ్రీశైలం, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి,ఏ. సీతారాములు,బి. కుమారస్వామి, జిల్లా అధికార ప్రతినిధి , మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, పార్లమెంట్ కో కన్వీనర్ దాసరాజు ప్రవీణ్, పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు సూగురు రాములు, రాయన్న సాగర్, జిల్లా నాయకులు బోయెల్ల రాము, వెంకటేష్ నాయుడు, ఎద్దుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# సంగంబండ" సాక్షిగా అతిత్వరలో పరిహార నిధుల విడుదల..

### - సంగంబండ రిజర్వాయర్ పరిశీలించిన సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీ చందర్ రెడ్డి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి




**మక్తల్,మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ హయాంలో చేపట్టిన ప్రాజెక్టులతోనే ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో సాగునీరు అందుతోందని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు, మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి సంగంబండ రిజర్వాయర్ పరిశీలించి, పునరావాస బాధితులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ప్రెస్ మీట్‌లో వంశీ చందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే గతంలో ఎన్నో ప్రాజెక్టులను నిర్మించామని తెలిపారు. సంగంబండ రిజర్వాయర్ కింద 62 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టగా... గతంలో అసమర్ధ శాసనసభ్యుల కారణంగా బండ తొలగించకపోవడంతో లెఫ్ట్ లో లెవల్ కెనాల్ కింద 12 గ్రామాలకు దాదాపు 20 వేల ఎకరాలకు సాగునీరు ఏళ్ళ తరబడి అందలేదని అన్నారు. సంగంబండ, ఉజ్జెల్లి, గార్లపల్లి వాసులకు నష్టపరిహారం కింద 32 కోట్లు చెల్లించాల్సి ఉండగా...గత ఎమ్మెల్యేకానీ, గత ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడంతో లెఫ్ట్ లో లెవల్ కెనాల్ పెండింగ్ లో ఉండిపోయిందని వాపోయారు. సంగంబండ రిజర్వాయర్ సాక్షిగా 32 కోట్ల రూపాయల నష్టపరిహారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇప్పించేందుకు హామీ ఇస్తున్నామని, అతి త్వరలో లెఫ్ట్ లో లెవల్ కెనాల్ పనులను సైతం ప్రారంభించి, 12 గ్రామాలకు సాగునీరు అందిస్తామని భరోసా ఇచ్చారు.గతంలో అసమర్థ పాలన ఉండేదని, ప్రస్తుతం రైతును రాజు చేసే పాలన, ఇందిరమ్మ పాలన ఉందని చెప్పారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... గత ఎమ్మెల్యే దాదాపుగా 18 సంవత్సరాలు అధికారంలో ఉన్నాకూడా సంగంబండ లెఫ్ట్ లో లెవల్ కెనాల్ సమస్యను పట్టించుకోలేదని, తాను ఎమ్మెల్యే అయిన తర్వాత రోజు నుంచే బండ సమస్యపై దృష్టి సారించి, నష్ట పరిహారం 32 కోట్లు ఇప్పించి, 12 గ్రామాలకు సాగునీరు అందించేందుకు మంత్రుల వెంబడి పడినట్లు తెలిపారు. రాబోయే కొద్ది రోజుల్లోనే పరిహారం నిధులు అందించి, త్వరలో లెఫ్ట్ లో లెవల్ కెనాల్ పనులను ప్రారంభించేందుకు చర్యలు చేపడుతామని అన్నారు. సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క లకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు స్థానిక పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత సంగంబండ గ్రామంలో స్థానికులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని, వంశీ చందర్ రెడ్డిని శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ వనజా ఆంజనేయులు గౌడ్, డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బాలక్రిష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, గవినోళ్ల గోపాల్ రెడ్డి, నాగరాజ్ గౌడ్, రవికుమార్ యాదవ్, మండల అధ్యక్షుడు గణేశ్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ రవికుమార్, కట్టా సురేశ్ గుప్తా, గడ్డంపల్లి హనుమంతు, రాజప్పగౌడ, కావలి తాయప్ప, మందుల నరేందర్, శివరాం రెడ్డి, వడ్వాట్ రవీందర్, కావలి రాజేందర్, వాకిటి హన్మంతు, నగేశ్, నీరజ్ , రంజిత్ రెడ్డి, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, ఫయాజ్, అబ్దుల్ రెహమాన్, లాలూ, ఇతర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెద్దమందడి, మేజర్‌న్యూస్:** పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ నిధుల నుంచి మంజూరైన సిసి రహదారి నిర్మాణాన్ని ఆదివారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. పామిరెడ్డిపల్లి గ్రామంలో మొత్తం ఐదు స్థానాలలో 600 మీటర్ల పొడవున నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 23 లక్షల నిధులు మంజూరయ్యాయని, రహదారి నిర్మాణాన్ని నాణ్యవంతంగా నిర్మించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘు ప్రసాద్, ఎంపీటీసీ ఇందిరమ్మ గ్రామ మాజీ సర్పంచ్ సిద్దయ్య, తిక్కన్న, గ్రామ నాయకులు శ్రీశైలం యాదవ్, రఘు, రామకృష్ణ రెడ్డి, నరేష్, చందు, మైబు, షౌకత్ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘణపురం, ఏదుల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9948271112,
7702532903